# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

22.10.2025
బుధవారం Wednesday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 121

పేజీలు : 8
Pages : 8

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789




పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు.



# పోలీస్ అంటేనే సమాజానికి నమ్మకం

విధి నిర్వహణలో ఎందరో పోలీసుల ప్రాణార్పణం

అమరులను సంస్మరించుకోవడం మన విధి

- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవంలో రేవంత్ నివాళి

**హైదరాబాద్ :** హైదరాబాద్ గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో

మిగతా 2 లో



## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో?

దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా

ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ

03




## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

- ఈ నెల 25తో ముగియనున్న సర్వే

02

## రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్

02





## ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం

- బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు
- చిన్న కాంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం
- ప్రజారోగ్యం విస్మరించి.. బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

03



## బంగాళా ఖాతంలో అల్పపీడనం

- తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు

02

## నల్లగొండలో మత్తు మాత్రల దందా

02

పోలీసుల దాడిలో పలువురి అరెస్ట్



## వేడెక్కిన జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం

- దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం
- జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్

03



## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

- అయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి
- ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన

4

ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని ఓ లేఖ రాశారు.





## నేడు సదర్ ఉత్సవ వేడుకలు

దున్నరాజుల విన్యాసాలు వీక్షకుల హర్షధ్వానాల మధ్య నేటి నుంచి మహానగరంలో సదర్ వేడుకలు ప్రారంభం కానున్నాయి. దీపావళి తర్వాత రెండో రోజు సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. అయితే నిన్న గ్రహణం వుండటంతో.. సదర్ ఉద్సవాలను నేడు, రేపు చేయాలని నిర్వహకులు నిర్ణయించారు.

02

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పోలీస్ అంటేనే సమాజానికి నమ్మకం, భరోసా

మొదటి పేజీ తరువాయి

వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీ సులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ క మాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్ సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొం దారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహ ర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారన్నారు. 29-06-2008న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33మంది పోలీస్ కుటుంబాలకు గాజుల రామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం. ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది. సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది. సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.





# నేడు సదర్ ఉత్సవ వేడుకలు

**నారాయణగూడ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు**



**హైదరాబాద్, అక్టోబర్ 21:** వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన చేశారు. సదర్ ఉత్సవ మేళా సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. నారాయణగూడలోని వైఎంసిఎ దగ్గర బుధవారం రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు సదర్ ఉత్సవ మేళా జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ అమల్లో ఉంటాయని వెల్లడించారు. రామ్‌కోటి, లింగంపల్లి, నారాయణగూడ, బర్కత్‌పురా, విజయనగరం, హిమాయత్‌నగర్ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తాత్కాలికంగా మళ్లింపులు చేపట్టనున్నట్లు తెలిపారు. సదర్ మేళాకు వచ్చే వారు తమ వాహనాలను కేశవ మెమోరియల్ కళాశాల మైదానంలో పార్క్ చేయాలని పోలీసులు సూచించారు. వాహనదారులు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలి- ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే**

**హైదరాబాద్, అక్టోబర్ 21:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్- 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

# రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ

**తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబర్ 21:** నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులు నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. ఈ ఎన్‌కౌంటర్‌ను హైకోర్టు, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుని న్యాయ విచారణ జరపాలని కోరింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా, వారికి శిక్ష పడేలా చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వారిపై హత్యా నేరం మోపాలన్నారు. 'నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానలో కానిస్టేబుల్ తుపాకీ గుంజుకుని, అతనిపై తిరగబడ్డాడనే పేరుతో షేక్ రియాజ్‌ని పోలీసులు చంపేయటం బూటకపు ఎన్‌కౌంటర్ మాత్రమే కాక, ఇది తెలంగాణా పోలీసు శాఖలో పెరుగుతున్న హింసాప్రవృత్తికి నిదర్శనం అన్నారు. ఈ నెల 17న బైకులు, చైన్ స్నాచింగ్ లాంటి దొంగతనాలకు పాల్పడుతున్న రియాజ్‌ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో.. బైక్ నడుపుతున్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి, అక్కడి నుండి పారిపోయాడు. ఊహించని ఈ దాడి కారణంగా కానిస్టేబుల్ అక్కడికక్కడే చనిపోయాడు. ఆ కానిస్టేబుల్ న్యాయంగా డ్యూటీ నిర్వహిస్తుండగా, అతనిపై జరిగిన దాడిలో చనిపోవటం చాలా బాధాకరం. హంతకునికి ఖచ్చితంగా శిక్ష పడాల్సిందే. అయితే ఆ శిక్షను ఎవరు అమలు చేయాలనేదే నాగరిక సమాజంలో కీలకమైన విషయం. నిందితుడు ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్ష నుంచి తప్పించుకోకుండా పోలీసులు తగిన సాక్ష్యాధారాలతో అతని నేరాన్ని నిరూపించి, చట్ట ప్రకారం కోర్టు ద్వారా శిక్ష పడేలా చేయటానికి అవకాశాలున్నాయి. కానీ, అలా కాకుండా పోలీస్ వ్యవస్థ రియాజ్‌ను హత్య చేయాలని ముందే నిర్ణయించుకున్నట్టుగా అనిపిస్తున్నది. ముందస్తు పథకం ప్రకారమే పోలీసుల మీద మరొకరు తిరుగుబాటు చేయకుండా, రియాజ్ ఉదంతం ఒక బెదిరింపుగా ఉండాలని చేసిన కౌంటర్ హత్య అని మా అనుమానం. తెలంగాణ పోలీసుల మానసిక వైఖరి, వారి ఎన్‌కౌంటర్ల చరిత్రలే ఇందుకు ఆధారాలు అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు అంటే తెలియని సామాన్య ప్రజలు ఈ విషయంలో పోలీసులకు వత్తాసు పలుకుతుండవచ్చు. కానీ, ఒక సమాజం నియమబద్ధంగా నడావలా లేక, కంటికి కన్ను, పంటికి పన్ను అనే ఆటవిక సమాజం లాగా నడవాలా అనేది మెజారిటీ మద్దతు ఉందనే పేరుతో నడవాల్సిన వ్యవహారం కాదు. ఒక ఆసుపత్రి నాలుగో అంతస్తులో, చుట్టుపక్కల వేరెవరు రోగులూ, వారి బంధువులూ లేకుండా ఉంచిన గదిలో జరిగిన ఈ హత్య నిజమైన ఎన్‌కౌంటర్ కాదని, బూటకపు ఎన్‌కౌంటర్ అని నిరూపించడానికి మృతుని బంధువులకు గానీ, హక్కుల సంఘాలకు గానీ, స్వచ్ఛంద సంస్థలకు గానీ ఎటువంటి అవకాశం ఉండదు. కాబట్టి రూల్ ఆఫ్ లాను, కోర్టులను, రాజ్యాంగ నియమాలని కాపాడటమా, లేక 'వారిలో ఒక మనిషి చనిపోతే వారు ఊరుకుంటారా?' అని సరిపెట్టటమా అనేది ఈరోజు ప్రభుత్వం, రాష్ట్ర, జాతీయ మానవ హక్కుల కమిషన్లు, హైకోర్టు, సుప్రీంకోర్టుల ముందూ ఉన్న ప్రశ్న అని మానవ హక్కుల వేదిక నేతలు అన్నారు.

# నల్లగొండలో మత్తు మాత్రల దందా

**పోలీసుల దాడిలో పలువరి అరెస్ట్**

**నల్లగొండ, అక్టోబర్ 21:** నల్గొండలో అక్రమంగా మత్తు మాత్రలు విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. ఈగల డ్రగ్ కంట్రోల్? బోర్డు అధికారుల తోపాటు నల్లగొండ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి మత్తు మాత్రలను విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు.నల్లగొండ జిల్లాలో జోరుగా మత్తు గోలీల అక్రమ దందా సాగుతోంది. ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మాత్రలను విక్రయిస్తున్న ముఠాతోపాటు కొనుగులు చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి భారీగా మత్తు మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో తొర్రూర్ మండలం కేంద్రంలోని ఓ మెడికల్ షాపునుంచి కొనుగోలుచేసి అక్రమంగా విక్రియస్తున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. మంగళవారం నల్లగొండ పోలీసులు జరిపిన దాడిలో టాబ్లెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ప్రధాన పెడ్లర్ మద్ జబినుల్లా, మెడికల్ షాపు ఓనర్ దారం కృష్ణసాయితోపాటు 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో 9మంది పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదు చరేశారు. మహ్మద్ జబీనుల్లా అనే వ్యక్తి గత కొంత కాలంగా మత్తు మాత్రలకు బానిసై కొనుగోలు, అమ్మకాలు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# బంగాళా ఖాతంలో అల్పపీడనం

**తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 21:** తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

# ఆసిఫ్‌ను పరామర్శించి డీజీపీ

**ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా**

**నిజామాబాద్, అక్టోబర్ 21:** నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి. చేతి నరాలు కోసుకు పోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. ఒక సాధారణ వ్యక్తి అయినా పోలీసుల మాదిరిగా ప్రమాదంలో పాల్గొని నిందితుడిని పట్టుకునేందుకు సాహసం చేసినందుకు ఆయనను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నట్లుగా, ఆసిఫ్ సాహసాన్ని గుర్తించి గ్యాలంట్రీ అవార్డుకు సిఫార్సు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం అందించనున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు. తెలంగాణ నుంచి ఇంకా దాదాపు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తాం, ఎలాంటి వేధింపులు ఉండవని డీజీపీ తెలిపారు.



# గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

- దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా
- ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ



**హైదరాబాద్, అక్టోబర్ 21:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷–లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోళీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

# వేడెక్కిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం

- దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం
- జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్





**హైదరాబాద్, అక్టోబర్ 21:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

# ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం

- బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు
- చిన్న కాంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం
- ప్రజారోగ్యం విస్మరించి.. బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం
- మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, అక్టోబర్ 21:** పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్ లా మారిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే.. బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ పాలనకు నిదర్శనమిదీ అని అన్నారు. కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. వాహన అద్దె బిల్లులు హైదరాబాద్‌లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు. కమీషన్లు ఇవ్వడం లేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా అని నిలదీశారు. యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అ÷–దదె వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్‌లు తీసేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పేదల ఆరోగ్యంపై రేవంత్‌కు శ్రద్ధ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని మండిపడ్డారు. శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖానను హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయి, వైద్య పరికరాలు పనితీరు, వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జీతాలు అందుతున్నాయా అని సిబ్బందిని అడగడంతో.. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని తమ కష్టాలను హరీశ్ రావుతో చెప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ బస్తీ దవాఖానలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదని చెప్పారు. గ్రీన్ చానల్ మాటలకే పరిమితమయిందని విమర్శించారు. ఈహెచ్‌ఎస్ కింద బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. బిల్లులను పెండింగ్ పెట్టడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్తీ ప్రజలకు తమ గడప దగ్గరే వైద్యం అందించాలనే ఉద్దేశంతో.. నాడు కేసీఆర్ గారు రాష్ట్రం మొత్తంలో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో 110 రకాల మందులను, 134 రకాల టెస్టులను ఉచితంగా చేసేవారు. కానీ 22 నెలల కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాలకే సుస్తీ పట్టుకున్నది. లింగంపల్లిలో ఉన్న బస్తీ దవాఖానా సిబ్బంది తమకు 5-6 నెలల నుండి జీతాలు రావడం లేదని బాధపడుతున్నారు. నిత్యావసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. రేవంత్ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. సీఎం రేవంత్ రెడ్డి కొత్త వైన్ షాపుల అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాదని విమర్శించారు. దరఖాస్తులు తక్కువ వచ్చాయని వారం రోజులు గడువు పెంచిందని మండిపడ్డారు. మద్యం దుకాణాల మీద, ఆదాయం మీద ధ్యాస తప్ప ప్రజల ఆరోగ్యం శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్ ఎందుకు రావడం లేదని, బస్తీ దవాఖానలో మందులు ఎందుకు లేవని నిలదీశారు. బస్తీ దవాఖానల సిబ్బందికి జీతాలు ఎందుకు వస్తలేవన్నారు. ఒక్కరోజైనా రివ్యూ చేశావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మద్యం దుకాణాల గురించి తప్ప గరీబ్ వాళ్ల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చినంక నల్లా నీళ్ళకు బిల్లులు వేసి పైసలు కట్టాలి అంటున్నరు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలె. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తేనే బస్తీ దవాఖానాలు బాగుపడతాయి.



# పోలీస్ క్రికెట్ టీమ్‌కు ట్రోఫీ

**హైదరాబాద్, అక్టోబర్ 21:** ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. అక్టోబర్ 9,10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో టాలి వుడ్ టీంపై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్‌కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్‌కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ సీవీ ఆనంద్‌కు సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన బిఆర్ఎస్

**కేబినేట్‌లో జరగని విషయాలపై దుష్ప్రచారం**

**దండుపాళ్యం బ్యాచ్ అంటూ విమర్శలా**

**హరీష్ రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి**





**హైదరాబాద్, అక్టోబర్ 21:** కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ బిఆర్ఎస్ నేత హరీష్ రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలని, ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలన్నారు. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ ప్రచారం కోసం స్టార్ కాంపెయినర్లు

**40మంది పేర్లు విడుదల చేసిన పార్టీ**

**జాబితాలో మాజీ సిఎం కెసిఆర్ పేరు**

**హైదరాబాద్, అక్టోబర్ 21:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ తరపున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, ముఠా గోపాల్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణా, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

## సంపాదకీయం




# గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే!

హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ దం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు.

**అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు**

మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడంమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఎపిలో పెట్లుబడులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి. అప్పుడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతుంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పుడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

- అయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి
- ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభు త్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశు భ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

## అదుపులేని బంగారం ధరలు

**హైదరాబాద్, అక్టోబర్ 21:** దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. రాబోయేది పెళ్లిళ్ల సీజన్. దీంతో బంగారం ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## తిరుపతి గోశాలలో గోవుల మృతి

### ఆరోపణలపై వివరణ కోరుతూ భూమనకు నోటీసులు

**తిరుపతి, అక్టోబర్ 21:** వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.



## బజార్‌హత్నూర్‌లో దండారి ఉత్సవాలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 :** ఈ సందర్భంగా గిరిజన కళాకారులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని తమ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించారు. డప్పుల మోగింపు, గుస్సాడి వేషాల సందడి, నృత్యాలతో గ్రామం మొత్తం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాల్లో ఎంపీ జి. నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన కళాకారులతో కలిసి నృత్య ప్రదర్శనల్లో పాల్గొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గిరిజనుల సాంప్రదాయాలు తెలంగాణ సంస్కృతికి ఆభరణమని, ఈ కళారూపాలను తరతరాలకు సంక్రమించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సాంస్కృతిక సంపద తెలంగాణకు ప్రత్యేక గుర్తింపునిస్తోంది. గిరిజన కళలు, ఉత్సవాలు కొత్త తరానికి స్ఫూర్తినిస్తాయన్నారు. ప్రభుత్వం ఈ సాంప్రదాయ కళారూపాల పరిరక్షణ, ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గిరిజనులు ప్రదర్శించే గుస్సాడి %-% దండారి నృత్యాలు వారి ఐక్యత, ఆత్మీయతకు ప్రతీకలని పేర్కొన్నారు. తరువాత గిరిజన నాయకులు ఎంపీ, కలెక్టర్, ఎస్పీ లకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన పొంగులేటి



**ఖమ్మం,అక్టోబర్21 :** తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం నుంచి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభయ్యాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ నోట్గి÷ చేసింది. ఈ నెల 24న నల్గొండ జిల్లాలో పలు సీసీఐ కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీం నెంబర్ 18005995779 ఏర్పాటు చేసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

## మంజీరా తీరాన పర్యాటక ఆకర్షణ

### అడ్వెంచర్ హబ్ పనులపై సమీక్ష

**సంగారెడ్డి, అక్టోబర్ 21:** మంజీరా తీరాన పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో మంజీరా నది తీరాన అభివృద్ధి చెందనున్న పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులపై కలెక్టర్ అధ్యక్షతన పంచాయతీ రాజ్ శాఖ విద్యుత్ శాఖ,అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మౌంట్ ఎవరెస్టు అధిరోహకులు , ట్రాన్సుసెంట్ అకాడమీ అఫ్ రాక్ క్లైంబింగ్ సంస్థ నిపుణులు పి అన్విత, ఎస్ ఆనంద్ కుమార్ ,పూర్ణ ,మంజీరా డ్యామ్ పై సాహస క్రీడలు (అడ్వాంచర్) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంజీరా డ్యామ్ ను సాహస క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గల అవకాశాలను వారు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి మంజీరా నది తీరంలో ఉన్న ప్రకృతి వైభవాన్ని వినియోగించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడ్వెంచర్ హబ్ ద్వారా జల క్రీడలు, బోటింగ్, క్యాంపింగ్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాలు ప్రారంభమైతే జిల్లా పర్యాటకులకు కొత్త ఆకర్షణగా మారుతుందని తెలిపారు. మంజీరా తీరాన అవసరమైన మౌలిక వసతులైన రహదారి, విద్యుత్ కనెక్షన్, నీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రూపకల్పనలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, సహజ వనరులపై ప్రభావం లేకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తదుపరి దశలో ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మంజీరా అడ్వెంచర్ హబ్ పూర్తి స్థాయిలో అమలు చేయబడితే, సంగారెడ్డి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి నూతన దశ ఆరంభమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు స్థలాన్ని స్వయంగా పరిశీలించేందుకు అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్లు తదితర అధికారులు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్ రావు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 22 అక్టోబర్ 2025 కరీంనగర్





# మాతో పెట్టుకుంటే 'మాటాషే'!

### మున్సిపల్ మహిళా కార్మికులకు 'అధికారుల' వార్నింగ్?

## రెండు గంటలపాటు 'కమీషనర్ క్లాస్'?

'లైంగిక వేధింపుల'ను వెలుగులోకి తెచ్చినందుకు 'నేటి సాక్షి'పై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఒత్తిడి

'ఆమె కాంప్లికేటెడ్' అని 'లైంగిక వేధింపుల-బాధితురాలి' క్యారెక్టర్ పై కామెంట్లు

'చనిపోయిన' ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడి ఫోటో వాడుకున్నారని ఆరోపణ

'జవాన్ టు కమిషనర్' వరకు కూడబలుక్కుని అధికారుల 'కుట్ర'?

'ఇష్యూ'ను వెలుగులోకి తెచ్చిన 'నేటి సాక్షి'కి సమాచారం ఇవ్వకుండా 'కమీషనర్ ప్రెస్ మీట్'?


'కారకుడిని' జవాన్ నుంచి తొలగిస్తున్నట్టు మీడియాకు వెల్లడి?

'ఆ కార్మికురాలని' వేధించకపోతే ..'ఆ జవాన్'ను ఎందుకు రిమూవ్ చేసినట్టు?

కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో 'అస్తవ్యస్త అడ్మినిస్ట్రేషన్'

కోరుట్ల మున్సిపల్ కార్యాలయం 'అస్తవ్యస్త అడ్మినిస్ట్రేషన్' వల్ల 'అయ్య లేని ఉయ్యాల'గా మారింది! పాలకుల కాలం ముగిసి 'పరిపాలన' ప్రత్యేకాధికారుల 'చేతి'లోకి వెళ్లడంతో 'కొందరు' అధికారులు ఆడింది ఆటగా.. పాడింది పాటగా.. తయారైంది! దీంతో 'కొంత మంది' అధికారులు ఎక్కడిక్కడ 'దొరికినపుడే బరుక్కుందా'మని జేబులు నింపుకునే పనిలో పడితే.. 'మరికొందరు'.. మున్సిపల్ ల్లో మనం ఎంత చెబితే అంతా.. 'మనల్నెవ్వడ్రా' ఆపేదీ? మనతో పెట్టుకుంటే 'మటాషే'.! అని విర్రవీగుతూ ఇష్టారాజ్యం నడిపిస్తున్నారు.! ఇందులో ఎవరూ పెద్దగా దృష్టి సారించని 'పారిశుద్ధ్య సెక్షన్'లో 'ఆ-కొందరి-పెత్తనం' అంతా ఇంతా కాదు.! ఏకంగా ఆ పూటకు దిక్కులేని నిరుపేద 'అమాయక' మహిళా కార్మికులపై 'లైంగిక వేధింపుల'కు పాల్పడితే.. ఎవ్వరికీ చెప్పుకోరని.. చెప్పుకుంటే ఉద్యోగమే ఊడుతుందని బెదిరిస్తూ.. 'శారీరక'ంగా లొంగదీసుకుంటున్నారన్న విషయం ఒక్కసారిగా 'బరస్టైంది'.! ఈ ఉదంతాన్ని 'నేటి సాక్షి' దినపత్రిక వెలుగులోకి తీసుకొస్తే.. కారకులైన 'అధికారులు' కుమ్మక్కై 'కొత్త కుట్ర'లకు తెరతీసి 'అగ్నికి ఆజ్యం' పోశారు.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



## మహిళా కార్మికులకు 'కమిషనర్ బ్రెయిన్ వాష్'?

కోరుట్ల 'మురికి-పాలిటీ'లో.. 'లైంగిక వేధింపుల' కలకలం.! శీర్షికన ప్రచురితమైన ప్రత్యేక కథనం కోరుట్లలో ప్రకంపనలు సృష్టిస్తోంది.! ఈ నేపథ్యంలో ఎవరికి చెప్పుకోలేని 'తమ గోసను-నేటి సాక్షి' ప్రచురించిందని 'బాధితులు' సంబరపడుతున్న సమయంలో 'కమీషనర్' నుంచి కబురందింది.! దాదాపు మున్సిపల్‌లో పనిచేసే 'మహిళా పారిశుధ్య కార్మికుల'నందరినీ సమావేశపరిచి రెండు గంటల పాటు 'ఘాటుగా వార్నింగ్' ఇచ్చినట్టు సమాచారం.! 'మిమ్మల్ని ఎవ్వరు బెదిరించినా.? రమ్మని పిలిచినా.? ఏ అవసరానికి వాడుకున్నా మూసుకుని ఉండాలే.! బజారుకొచ్చి మాట్లాడినా.? పేపరోళ్లకు చెప్పుకున్నా.? ఛానలోళ్ల మైకులో మాట్లాడినా.? ముఖ్యంగా ఈ మీటింగ్ విషయాలు బయటకు పొక్కినా..మీ ఉద్యోగాలు ఊడుతాయ్.? మీరు 'జస్ట్ ఔట్ సోర్సింగ్' మాత్రమే.! ఏ కారణం చేతనైనా మిమ్మల్ని మేం పీకేసే అధికారాలు ఉంటాయి.! ఒళ్లు దగ్గర పెట్టుకుని మీకు చెప్పినపని మూసుకుని చేసుకుని బతకండి.. ఇంకెప్పుడూ 'ఏ విలేకరి'కైనా చెప్పుకున్నట్టు తెలిస్తే మిమ్మల్ని పనిలోంచి తొలగిస్తా'మని సాలిడ్ వార్నింగ్ ఇచ్చినట్టు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గుసగుసలు గుప్పుమన్నాయి.!

### 'బాధితురాలి'కి సాలిడ్ వార్నింగ్?

ఇలా సామూహిక బెదిరింపుల పర్వం ముగిసినంక మర్నాటి నుంచి 'లైంగిక వేధింపుల బాధితురాలి'కి మరో రకమైన వార్నింగ్'లు షుర-ువైనై.! బజార్లో 'ఆమె' స్థానంలో మరొకరికి పని కల్పించడం.. ఆమెకు కొత్త బస్టాండ్ నుంచి సాయిబాబా ఆలయం వరకు 'సుదూర' రోడ్డు ఊడ్చేలా 'పనిష్మెంట్' ఇచ్చారు. ఇదేమని అడిగితే మాతో పెట్టుకుంటే ఇలానే ఉంటది.! ఇంకా చూడూ.. మున్సిపల్'లో మేం ఎంత చెబితే అంతా.. అన్ని శాఖల అధికారులు మా చుట్టాలే.. ఎవ్వడేం పీకలేడు.. ఇక నుంచి చెబుతాం ఒక్కొక్కల్ల సంగతి' అంటూ.. గల్లా ఎగరేసుకు తిరుగుతున్న వైనం కార్మికుల గుండెల్లో దడపుట్టించింది.! 'ఒక్కదాని కోసం' మేమందరం ఎందుకు బలవ్వాలన్న 'చిచ్చు'పుట్టించి భయభ్రాంతులకు గురి చేస్తూ 'బాధితురాలిని' ఒంటరి పక్షిని చేశారు.!

### మేమంతా చుట్టాలం.. చట్టాలన్నీ మాకు అనుకూలం

మహిళా కార్మికురాలిని వేధించిన 'జవాన్'.. అనధికార 'శానిటరీ ఇన్‌స్పెక్టర్'.. మున్సిపల్ 'మేనేజర్'లు ఒకే కుటుంబానికి చెందినవారని 'బాధితురాలి' మాటల్లో వ్యక్తమవుతోంది.! కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినపుడు సారూ.. మీ తమ్ముడు రోజూ 'పడుకోమని సతాయిస్తుండు'.. కోరుట్లలోనే కాదు.. 'ధర్మపురి' జాతరలో కూడా 'దారుణంగా' సతాయించాడని.. ఒక దశలో 'గంగలో దూకి చావాలని'పించిందని బాధితురాలు కళ్లనీళ్లపర్యంతమైంది. పెరుగుతున్న పిల్లలు గుర్తొచ్చి 'చావకుండా బతికితే' ఈ 'జవాన్' రోజూ సతాయిస్తుండు.. నీ కోసమే నేను 'డ్యూటీ' చేస్తున్నాని బెదిరిస్తే.. నేనెట్లా బతికేదని వాపోయింది. ఇలా నన్ను వాడుకోవడం కోసమే ఇదంతా చేస్తున్నాడని 'మేనేజర్'కు చెబితే 'నవ్వి' ఊరుకున్నాడని.. 'కమిషనర్'కు చెబితే 'లైట్' తీసుకున్నడని.. ఇప్పుడు 'ఆడ కార్మికుల'ందరినీ బెదిరిస్తే మా బతుకులేంగావాలి అంటూ ఆవేదన చెందారు. 'కారకుడి'పై చర్యలు తీసుకోకుండా.. 'అతని'కే శానిటరీ ఇన్‌స్పెక్టర్.. ఇన్ చార్జి ఇన్‌స్పెక్టర్.. మేనేజర్.. కమిషనర్లు' సపోర్ట్ చేస్తే మాకు దిక్కెవరూ అంటూ 'ఆమె' ప్రశ్నించారు.

## 'నేటి సాక్షి'పై పోలీసులకు ఫిర్యాదు చేయండి?

నిరాధారమైన వార్తాకథనాన్ని రాసిన 'నేటి సాక్షి'పై.. ఆ 'విలేకరి'పై పోలీసులకు ఫిర్యాదు చేయండని 'కొందరు-అధికారులు' పారిశుధ్య కార్మికులను భయపెట్టి ఉసిగొల్పుతున్నట్టు సమాచారం.! ఏ మున్సిపల్ సార్లు 'మమ్మల్ని వేధించలేదు.. సతాయించలేదు.. లైంగికంగా వాడుకోలేదు.. అవన్నీ అబద్ధాలు..' తమకు దగ్గరి కార్మికులను 'బెదిరించి' వారితో ఫిర్యాదు చేయించేందుకు 'కుట్ర'లు పన్నుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో ఓ 'గమ్మత్తైన' ముచ్చటేందంటే.. నిన్నమొన్నటి దాకా 'అనధికార శానిటరీ ఇన్‌స్పెక్టర్'గా చెలామణి అయిన సారు.. మీ కోసం 'నేనెందుకు'? బలికావాలి.. మీ సావేదో మీరు చావండని.. ఈ 'ఇష్యూ' నుంచి తప్పుకున్నట్లు వినిపిస్తోంది.! దీంతో..'శానిటరీ ఇన్‌స్పెక్టర్'.. 'మేనేజర్'లిద్దరూ..'జవాన్'కు అండగా నిలిచి 'కమిషనర్'ను ఏదో 'మేనేజ్' చేసేసి 'లైంగిక వేధింపుల' ఇష్యూను పక్కదారి పట్టిస్తున్నట్టు స్పష్టమవుతోందని బయట టాకు.!

## చనిపోయిన 'ఏఐటీయూసీ' నాయకుడి ఫొటో వాడారంట?

మేం నిజంగా వేధిస్తే.. లోకల్ ఉన్న 'ఏఐటీయూసీ' నాయకులకు చెప్పుకోవాలి.! లేదా.. రాజకీయ నాయకులకు చెప్పుకోవాలి.. లేదా మున్సిపల్ కార్మికుల నాయకులకు చెప్పుకోవాలి.. అంతే కానీ.. ఎప్పుడో 'చనిపోయిన' ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శికి చెప్పుకుంటే ఎవడొచ్చి ఏం పీకుతడు? సచ్చినట్టు మా దగ్గర పడుండని ఏకంగా కార్మికుల రాష్ట్ర నేతపై సదరు 'పెత్త'మనుషులు అవాకులు చవాకులు పేలుతున్నట్టు తెలిసింది. ఆ 'నేటి సాక్షో'డికి పని లేదు.. సచ్చినోడి పేరిట 'స్టేట్ మెంట్'.. వాడు మున్సిపల్ సీడీఎంఏ శ్రీదేవికి.. వరంగల్ ఆర్డీఎంఏ సయ్యద్ మసూద్'కు ఫిర్యాదు చేసిండట వాళ్లు ఆక్షన్ తీసుకుంటరట..' అని నోటికొచ్చినట్టు మాట్లాడుకున్నరటన్న వైనం పట్టణంలో చర్చానీయాంశమైంది.!

### 'లైంగిక వేధింపులు' అబద్ధమైతే.? 'జవాన్'ను విధుల నుంచి ఎందుకు తొలగించినట్టు?

మూటిగట్టిన 'అధికారుల' ముచ్చట్లే నిజమనుకుంటే.? బాధితురాలు పేర్కొంటున్న 'లైంగిక వేధింపులు' అబద్ధమైతే.? 'ఓ-జవాన్'ను కారకుడు ఇతడే అని ఎలా 'ఫిక్స్' అయ్యారు.? 'అతడే ఆ-కారకుడు' అని బాధితురాలు పేర్కొన్న వ్యక్తినే 'డిమోషన్'చేసి.. 'ట్రాక్టర్ డ్రైవర్'గా జవాన్ విధుల నుంచి తొలగిస్తారని పట్టణంలో చర్చ జరుగుతోంది.



మరిన్ని వివరాలు తరువాయి పేజీలో..

## 'నేటి సాక్షి'కి సమాచారం ఇవ్వకుండా 'ప్రెస్ మీట్' ఎందుకు.?

'మహిళా పారిశుధ్య కార్మికురాలి'పై లైంగిక వేధింపుల ఉదంతాన్ని వెలుగులోకి తెచ్చిన 'నేటి సాక్షి'కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ రవీందర్ 'ప్రెస్ మీట్' ఏర్పాటు చేశారు. దీనికి పలువురు పాత్రికేయులకు సమాచారం అందించడంతో 'ఏదో.? ప్రభుత్వ సమాచారం ప్రచురించడం' కోసం కావొచ్చని వచ్చిన ప్రెస్ మిత్రులకు 'కమిషనర్-అసలు టాపిక్' తీయడంతో అవాక్కయ్యారని తెలిసింది. ఆ 'వార్త' మేం రాయలేదు.. మీ ప్రెస్‌మీట్ విషయం మేమెలా రాస్తామని 'కొందరు' పాత్రికేయులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దానికి ఆయన స్పందిస్తూ.. అతనికి తర్వాత చెబుతాం.. మావోళ్లకు 'నేటి సాక్షి'కి సమాచారం ఇవ్వుమని కూడా చెప్పానని కమిషనర్ కవర్ చేసుకున్నట్టు తెలిసింది. 'లైంగిక వేధింపుల'కు పాల్పడ్డ 'జవాన్'ను అతని విధుల నుంచి తొలగించడంతో పాటు మరో ముగ్గురిని కూడా మార్పులు చేస్తున్నట్టు పత్రికాముఖంగా ప్రకటిస్తున్నట్టు కమిషనర్ వివరించినట్టు వినిపించింది.

'పాయిఖానాలో కంపు పోవాలంటే.? సెంట్ కొట్టుడు కాదు.! యాసిడ్'తో 'క్లీన్' చేయాలన్న కనీస జ్ఞానం 'మురికి'పాలిటీ అధికారులకు లేదా? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'మన మొఖం మంచిగ లేక.. అద్దం పలగ్గొట్టుకున్నట్టుంది..' మున్సిపల్ అధికారుల తీరు అని.. పట్టణంలో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.!

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బాధితురాలికి న్యాయం చేయండి



కోరుట్ల మున్సిపాలిటీలో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న మహిళా కార్మికురాలిని మూడు నెలల నుండి 'లైంగికంగా' వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్న జవాన్‌ను విధుల నుంచి తొలగించకుండా.. అతనికే అండగా నిలుస్తున్నారు. ఏ దిక్కూ లేని మహిళా కార్మికురాలిని చిన్నచూపు చూస్తున్న మున్సిపల్ కమిషనర్ సార్.. ఇది మీకు మంచి పద్ధతి కాదు.! మీరు పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, లైంగిక వేధింపులకు గురి చేస్తున్న జవాన్ పై క్రిమినల్ కేసులు పెట్టకుండా అధికారులతో కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇక్కడ జరిగిన విషయాలను బయట చెప్పితే, ఉద్యోగాల నుంచి తీసివేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా వేధింపులకు గురి చేస్తున్న జవాన్‌ను వెంటనే విధుల నుంచి తొలిగించి మహిళా కార్మికురాలికి న్యాయం చేయాలి. కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కే శ్రీదేవికి, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లకు.. పత్రికల్లో వచ్చినటువంటి అన్ని విషయాలు మెయిల్ ద్వారా, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశాం. మహిళా కార్మికురాలిపై వేధింపులకు గురిచేసిన జవాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని. రాష్ట్రంలో మహిళా కార్మికులకు రక్షణ కల్పించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఇప్పటికైనా.. జవాన్ పై చర్యలు తీసుకోకుంటే మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

**- తెలంగాణ మున్సిపల్ సంఘం(ఏఐటీయూసీ)**
**జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఉస్మాన్**

# 'దసరా' నాడు 'భార్య'! 'దీపావళి' నాడు 'భర్త' మృతి!

## ప్రేమించి పెళ్లి చేసుకున్న 'జంట' 22 రోజుల్లో ఇద్దరూ వెళ్లి'పోయారు'

### ఎర్దండి'లో విషాదం నింపిన ఘటన



**నేటి సాక్షి, కోరుట్ల :** పెద్దలను ఒప్పించి 'ప్రేమ పెళ్లి' చేసుకున్న ఓ 'జంట' అనూహ్యంగా 22 రోజుల వ్యవధిలోనే కడతేరి'పోవడం'తో కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో విషాదం నింపింది.

### 'దసరా' నాడు 'భార్య' ఊపిరి తీసుకుంది

ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండికి చెందిన బోదాసు గంగోత్రి (22) అనే వివాహిత అక్టోబర్ - 3 న 'దసరా' పండక్కి తన తల్లి గారింటికి వచ్చింది.ప్రేమ వివాహం చేసుకున్న తర్వాత మొదటిసారి పుట్టింటికి రావడంతో అల్లుడికి-బిడ్డకి 'దావత్' ఏర్పాటు చేశారు.దావత్ లో 'మటన్' విషయంలో 'వివాదం' తలెత్తింది.దీంతో గొడవకు దారి తీసిన క్రమంలో గంగోత్రి మనస్తాపం చెంది అత్తింటికి వెళ్లి ఉరివేసుకుని మృతిచెందింది.ఈ ఉదంతం కలకలం రేపింది.ఆ సమయంలో అల్లుడే తన బిడ్డను వేధించి చంపేశాడని పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.

### 'దీపావళి' రోజున 'భర్త' వెళ్లి'పోయాడు'

అదలా ఉంచితే.. సరిగ్గా 22 రోజుల తర్వాత ప్రేమించిన భార్య చనిపోవడాన్ని తట్టుకోలేక భర్త కూడా చనిపోవడంతో కలకలం సృష్టించింది.అయితే భార్య జ్ఞాపకాలకు దూరంగా ఉండేందుకు బంధువులు 'సంతోష్' (26)ను ఆదిలాబాద్ తీసుకెళ్లారు. అనూహ్యంగా సంతోష్ చనిపోయారన్నది తెలిసి ఎర్దండిలో విషాదం నింపగా ఆయన ఎలా చని'పోయారన్నది' ఇంకా తెలియరాలేదు.'దసరా' నాడు భార్య..'దీపావళి' నాడు 'భర్త' చనిపోయారంటూ చర్చానీయాంశమైంది.!

# బతికే ఉన్నాం సారూ..

## బాధితురాలికి న్యాయమెలా జరుగదో చూపిస్తాం.. సూడుండ్రి సారూ..

### తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ సార్.. మేం బతికే ఉన్నాం.. 'చనిపోయిన' ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడి ఫోటో వాడుకున్నారని మున్సిపల్ అధికారులు 'వెటకారంగా' మాట్లాడినట్టు మా దృష్టికి వచ్చింది. తాను తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి'ని.. ఈ నెల 18న 'నేటి సాక్షి'లో వచ్చిన కథనాన్ని చదివి బాధితురాలికి న్యాయం జరిగేలా.. బాధ్యులపై 'చట్టరీత్య చర్యలు' తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తో ఫోన్‌లో మాట్లాడడం జరిగింది. మరిచిపోయారా? మీకు తెలిసేలా చేసే బాధ్యత మాది.. సీడీఎంఏకు.. ఆర్డీఎంఏకు.. కలెక్టర్ కు ఫిర్యాదు చేశాం.. 'శాఖా పరమైన విచారణ' చేపడతామని ఉన్నతాధికారులు స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చారు. బాధిత మహిళా కార్మికురాలితో కూడా ఫోన్ లో మాట్లాడాం. ఆమెకు ఏఐటీయూసీ తరపున న్యాయం జరిగే వరకు తోడుంటాం. జరుగుతున్నటువంటి అన్ని విషయాలు ఫోన్‌లో వివరించడం జరిగింది. జవాన్ కు మున్సిపల్ లో అధికారులు అండదండలు ఉన్నాయని ఆమె చెప్పిన మాటల్లో అర్థమైంది. మహిళా కార్మికురాలని వేధించిన వారు ఎంతటి వారైనా సరే వారి వెనుక ఎవరున్నా సరే తక్షణం విధుల నుంచి తొలగించాలని అతనిపై తగిన చర్యలు తీసుకోవాలి కోరుట్ల మున్సిపల్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఇలాంటి వేధింపులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి.త్వరలో కోరుట్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతాం.




# పల్లెల్లో 'దీలె'! పట్నంలో 'దివాలి'!

- నోస్కున్నోళ్లకు దొరికిన నోము దండ
- పల్లెల్లో. కన్నుల పండువగా జరిగిన 'నోములు'
- పట్నాల్లో..'లక్ష్మీపూజలు-కేదారేశ్వర వ్రతాలు'
- పిల్లలూ-కొత్తల్లుల్లతో సందడిగా వేడుకలు





**నేటి సాక్షి, కోరుట్ల:** తెలంగాణ పల్లెల్లో 'దీలె' పండుగ నానాటికీ అంతరించిపోతోన్న సంస్కృతి.. సంప్రదాయాలకు జీవం పోసినట్టు ఐంది.! నాటి కాలంలో రూపుదిద్దుకున్న 'పంటల పండుగు..వంటల పండుగు'.. 21 తీర్ల కాయగూరలతో 'కమ్మగ'ముగిసింది.! ఇక పట్నమొస్తే..రోడ్డు మీద దుకాణాల్లో 'లక్ష్మీపూజలు' చేసుకుని స్వీట్లు పంచుకుని పటాకులు 'ధాం ధీమం'టూ పేల్చుకుని సంబరపడ్డారు. కొత్తబట్టలేసుకుని పిల్లలు 'బాణసంచా' కాల్చి హాల్ చల్ చేసుకోగా.. కొత్త అల్లుల్లకు కొత్త బట్టలు .. కట్నకానుకలు.. తీపి వంటకాలు.. షడ్రుచులతో సామూహిక భోజనాలు చేసి సంబరంగా గడిపారు.

### పల్లెల్లో 'దీలె'.!


వారం రోజుల నుంచే ఇళ్లకు సున్నాలు.. పుట్టమన్ను.. తలుపులకు రంగులు.. తీనెలు.. ముగ్గులు.. పచ్చని పందిళ్లు.. బంతిపూల దండలతో ఇళ్లంతా అలంకరించి ప్రకృతి ఒడిలో సేదదీరేలా చేశారు. 21 రకాల కూరగాయలతో 'కలెగూర'.. 21 తీరు వస్తువులతో పూజలు.. వాయినాలు..ఆడిబిడ్డలకు ఒడి బియ్యాలు.. చీర కనుములు.. నోము దండ.. బెల్లప్పాలతో ఒడినింపి కాళ్లు మొక్కారు. ఆడిబిడ్డలు ఆశీర్వదించారు.వచ్చిన చుట్టాలు తో 'నోము' (కేదారేశ్వర వ్రతం) కన్నుల పండువగా జరుపుకున్నారు.

### పట్నంలో 'దివాలి'.!


ఇక పట్టణాల విషయానికి వేస్తే 'దీపావళి' పండుగను ఏడాదంతా పేరుకుపోయిన 'దుమ్ము దులుపుకుని' పువ్వులతో అలంకరించుకున్న దుకాణం.. ఆఫీసుల్లో 'లక్ష్మీ పూజలు' చేసుకున్నారు.హాజరైన 'బంధుమిత్రులకు' నోరు తీపిచేసి పంపించారు.ఆ తర్వాత రోడ్డంతా మాదే అన్నరీతిలో పటాకులు కాల్చి..కళ్లు నీళ్లు కారేలా పూల కుండీలు ముట్టించి.. అర్ధరాత్రి వరకు దీపావళి పండుగ జరుపుకున్నారు.

### 'పండుగ' చేసుకున్న పూలు-పండ్లు-పటాకులోల్లు'

మామిడాకులు.. 21 రకాల ప్రకృతి వస్తువులు.. విస్తార్లు.. బంతి-చామంతి పూల వ్యాపారులు.. కూరగాయల వ్యాపారులు 'డబుల్ రేట్లు' పెంచేసి అమ్ముకున్నారు.ఇక పటాకుల దుకాణాల వ్యాపారులైతే పాత స్టాకును కొత్త స్టాకు తో నూకేసి 'ట్రిపుల్ రేట్లు' పెట్టిన జేబులు దోచేశారు.పంతుళ్లు పూజలు చేసేందుకు దొరక్కపోవడంతో 'యూట్యూబ్'ను ఆశ్రయించి 'లక్ష్మీ పూజల'ను మమ అనిపించేసుకున్నారు.మొత్తానికి పట్నంలో 'వ్యాపారులు' దొరికినప్పుడే బరుక్కోవాలె అంటూ ఇష్టం వచ్చిన రేట్లు చెప్పి జేబులు నింపుకున్నారు.తప్పని సారి పరిస్థితుల్లో జనాలు ఎక్కువ డబ్బులు పెట్టి తక్కువ వస్తువులతో 'దీపావళి'ని ఒడగొట్టేసుకున్నారు.దీపాల వరుసకు స్వస్తి చెప్పి ఓ 'రెండు దీపాలతో' దీపావళి పండుగ చేసుకున్నారంటే 'మార్కెట్లో-వ్యాపారుల-మాఫియా' ఎంతగా విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు.









నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 22 అక్టోబర్ 2025 కరీంనగర్


# రోహిత్, కోహ్లీలతో నా రిలేషన్ మారలేదు

## వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తనకున్న రిలేషన్ గురించి వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్ స్పందించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తన రిలేషన్ గతంలోలాగే ఉందని, తనకు ఏ అవసరం వచ్చినా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను సంప్రదించడానికి వెనుకాడనని గిల్ తెలిపాడు. సోషల్ మీడియాలో ఇటీవల వస్తున్న కథనాలపై ఈ విధంగా స్పందించాడు. భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా ఎంతో విజయవంతమైన రోహిత్ శర్మ స్థానాన్ని గిల్ భర్తీ చేశాడు. అప్పటి నుంచి ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల భవిష్యత్తుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆదివారం పెర్త్ వేదికగా ప్రారంభం కానున్న ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్ భారత వన్డే కెప్టెన్‌గా గిల్ తొలి సిరీస్.స్వాన్ నది ఒడ్డున మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశానికి హాజరుకావడం చాలా అసాధారణం. “బయట ఒక విషయం నడుస్తోంది, కానీ రోహిత్‌తో నాకున్న రిలేషన్‌లో ఏమీ మారలేదు. నేను ఏదైనా అడగాలనుకుంటే, సలహా కోరాలని భావిస్తే కచ్చితంగా రోహిత్ ను సంప్రదిస్తాను. పిచ్ స్వభావం గురించి సలహా కావాలన్నా, మ్యాచ్ గురించి అయినా రోహిత్ సహాయం చేస్తాడు” అని సిరీస్ ప్రారంభానికి ముందు గిల్ అన్నాడు. “నాకు విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో మంచి అనుబంధం ఉంది. నేను వెళ్లి ఈ పరిస్థితుల్లో కెప్టెన్ అయితే మీరేం చేస్తారు, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని నిర్మొహమాటంగా అడుగుతాను. సలహాలు ఇవ్వడానికి వారిద్దరూ ఎప్పుడూ వెనుకాడరు. 25 ఏళ్ల కెప్టెన్‌ను. నామీద పెద్ద బాధ్యత ఉంది. ఇద్దరు మాజీ కెప్టెన్ల నుండి చాలా మద్దతు అవసరం. టీమ్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, ఏ రకంగా నిర్ణయాలు తీసుకుని జట్టును ముందుకు తీసుకెళ్లాలనే దానిపై విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో నేను చాలాసార్లు మాట్లాడాను. వారి అనుభవాలు మాకు సహాయపడతాయి’ అని గిల్ పేర్కొన్నాడు. “మహీ భాయ్ (ఎంఎస్ ధోని), విరాట్, రోహిత్ అందించిన వారసత్వం, ఎన్నో అనుభవాల నుంచి నేర్చుకున్న విషయాలు చాలా ఉన్నాయి. వారి అనుభవం, నైపుణ్యం చాలా గొప్పది. వారి ఆట చూస్తూ పెరిగాను. వారిని నేను ఆరాధించేవాడిని, అది నన్ను ప్రేరేపిస్తుంది. అలాంటి దిగ్గజాలు నా సారథ్యంలో ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తాను. జట్టుకు ఏ విధంగా మెస్సేజ్ ఇవ్వాలి. ఆటగాళ్లలో ఎలా కమ్యూనికేషన్ జరపాలి అనే విషయంపై రోహిత్, కోహ్లీలను అడిగి తెలుసుకున్నాను. వారితో కలిసి ఆడినప్పుడు కొన్ని విషయాలు నేర్చుకున్నాను. ఆస్ట్రేలియాతో సిరీస్ లో వారు ప్రత్యేకంగా నిలుస్తారు. రోహిత్, కోహ్లీలు దాదాపు 20 సంవత్సరాలుగా భారత క్రికెట్‌కు సేవలందించారు. వారి అనుభవాన్ని రిపీట్ చేయలేం. కానీ వ్యక్తిగతంగా, తనపై ఎంత ఎక్కువ బాధ్యత ఉంటే, అంత బాగా ఆడతానని నమ్ముతాను. కెప్టెన్సీ అనే అదనపు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాను.నేను ఒత్తిడిలో రాణిస్తాను,


నా అత్యుత్తమ ఆట బయటకు వస్తుంది. బ్యాటింగ్ చేసినప్పుడు బ్యాటర్‌గా ఆలోచిస్తాను, ఆపై బెస్ట్ నిర్ణయం నిర్ణయాలు తీసుకుంటాను. ఒక బ్యాటర్‌గా, నేను కెప్టెన్‌లా ఆలోచించడానికి మాత్రం ప్రయత్నించను. అలా చేస్తే ఒత్తిడి



పెరుగుతుంది. దాంతో స్వేచ్ఛగా ఆడలేం. మన అత్యుత్తమ ఆట ప్రదర్శించలేమని” ఆసీస్ తో వన్డే సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ భారత వన్డే కెప్టెన్ గిల్ కీలక విషయాలు వెల్లడించాడు.

## అడిలైడ్ లో కోహ్లీ రాణించేనా?

పునరాగమనంలో డకౌట్‌తో తీవ్రంగా నిరాశపర్చిన విరాట్ కోహ్లీ.. మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. అచ్చొచ్చిన మైదానంలో ప్రత్యర్థికి చుక్కలు చూపించేందుకు రెడీ అవుతున్నాడు. నాలుగున్నర నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ.. పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ డకౌటయ్యాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా డక్ వర్త్ లూయిస్ పద్ధతిన 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. అడిలైడ్ వేదికగా గురువారం రెండో వన్డే జరగనుంది. ఈ సిరీస్‌లో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్ గెలవాలి. లేదంటే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోతుంది. అడిలైడ్ వన్డే గెలవాలంటే కోహ్లీతో పాటు రోహిత్ శర్మ రాణించాలి. అయితే అడిలైడ్‌లో కోహ్లీ రికార్డ్స్ బాగున్నాయి. అడిలైడ్ వేదికగా మూడు ఫార్మాట్లలో కలిపి 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ.. 65 సగటుతో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి.ఇక్కడ ఇప్పటి వరకు 4 వన్డేలు ఆడిన కోహ్లీ 61 సగటుతో 244 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో కోహ్లీ నుంచి మరో సెంచరీ వస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అడిలైడ్ వేదికగా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ కొనసాగుతున్నాడు. 975 పరుగులతో అతను టాప్ స్కోరర్‌గా నిలవగా.. సర్ డాన్ బ్రాడ్‌మన్ (970), స్టీవ్ స్మిత్(934), గ్రేగ్ చాపెల్(747), షేన్ వాట్సన్(729), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (687) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో బ్రాడ్‌మన్ మినహా మిగతా బ్యాటర్లంతా కోహ్లీ కంటే ఎక్కువ ఇన్నింగ్స్ ఆడారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా అడిలైడ్ వేదికగా చివరిసారిగా ఆడిన కోహ్లీ.. ఈ డే/నైట్ టెస్ట్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 7, 11 పరుగులు మాత్రమే చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, రోహిత్‌లకు ఈ మ్యాచ్ అగ్ని పరీక్షగా మారింది. ఈ మ్యాచ్‌లో రాణిస్తేనే వారిపై ఒత్తిడి తగ్గనుంది. లేదంటే విమర్శలు రెట్టింపు అవుతాయి.



## నఖ్వీపై చర్యలు తీసుకోనున్న బీసీసీఐ!!


ఆసియా కప్ ముగిసి చాలా కాలమైంది. ఇంత వరకు ట్రోఫీ మాత్రం భారత్‌కు రాలేదు. తన చేతుల మీదుగా తీసుకోలేదని మొండికేసిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ భారత్‌కు ట్రోఫీ ఇచ్చేందుకు అంగీకరించలేదు. తనతోపాటే తీసుకెళ్లిపోయారు. దీంతో ఈ వివాదం ఇంకా ముగిసిపోలేదు. భారత్ పలు రకాలుగా ఆయన్ని సంప్రదిస్తుంటే షరతులతో ఇచ్చేందుకు అంగీకరించారు. తన చేతుల మీదుగా తీసుకుంటేనే ఇస్తానని చెబుతున్నారు. దీంతో భారత్ మరిన్ని చర్యలు సిద్ధమవుతోంది. ట్రోఫీ వివాదంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, బీసీసీఐ తదుపరి ఐసీసీ సమావేశంలో ఈ విషయంలో అంతర్జాతీయ బోర్డు జోక్యం చేసుకోవాలని కోరవచ్చు. బీసీసీఐ గత వారంలో ఒక లేఖను పంపిందని సమాచారం, అందులో ట్రోఫీని భారత జట్టుకు ఇవ్వాలని కోరారు, అయితే నఖ్వీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. టీమ్ ఇండియాకు ట్రోఫీని ఇవ్వాలి లేదా త్వరలో జరగనున్న ఐసీసీ సమావేశంలో ఈ సమస్యను లేవనెత్తుతామని బీసీసీఐ స్పష్టం చేసింది. ఏషియా కప్ ట్రోఫీ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంది, అక్కడ అది ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ కార్యాలయంలో ఏసీసీ ఉంచారు. ఒక మీడియా నివేదికలో, బీసీసీఐకార్యదర్శి దేవ్జిత్ సైకియా మాట్లాడుతూ, భారత బోర్డు చట్టపరంగా ఒక్కో అడుగు వేస్తోందని చెప్పారు. ఏషియా కప్ ఫైనల్‌లో భారత జట్టు పాకిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత మొహ్సిన్ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోడానికి నిరాకరించడంతో ఈ వివాదం ప్రారంభమైంది. కొంత సమయం తరువాత, మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొన్ని వారాల క్రితం సెప్టెంబర్ 30న ఏసీసీ సమావేశం జరిగింది, ఆ సమావేశంలో రాజీవ్ శుక్లా భారతదేశానికి ప్రతినిధిగా ఉన్నారు, అతను ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడు కూడా. ఆ సమావేశంలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ ట్రోఫీ ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ ఆస్తి అని, కాబట్టి నఖ్వీ వ్యక్తిగతంగా ట్రోఫీని మైదానం నుంచి తీసుకెళ్లే హక్కు లేదని అన్నారు. బోర్డు సభ్యుల ముందు క్షమాపణ చెప్పిన తర్వాత కూడా, అతను టీమ్ ఇండియాకు ట్రోఫీని ఇవ్వడానికి నిరాకరించాడు. టీమ్ ఇండియా ట్రోఫీని తీసుకెళ్లాలనుకుంటే, వారు నేరుగా దుబాయ్‌లోని కార్యాలయానికి వచ్చి అతని చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవాలని ఆయన షరతులు పెడుతున్నారు. వీటికి టీమిండియా, బీసీసీఐ అంగీకరించడం లేదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకుంటుందని, జమ్మూకశ్మీర్‌లో జరిగిన దాడులు ఉదాహరణగా చూపిస్తూ ఆసియా కప్‌లో పాకిస్తాన్ క్రికెటర్లతో మాట, చేతులు కలపడానికి నిరాకరించింది. అంతేకాకుండా ఆ దేశానికి చెందిన నఖ్వీ చేతుల మీదుగా కూడా ట్రోఫీ అందుకోలేదు. దీన్ని మనసులో పెట్టుకొనే నఖ్వీ తనకు నచ్చినట్టు చేస్తున్నారు. ట్రోఫీని భారత్‌కు ఇవ్వకుండా అడ్డం పడుతున్నారు.

## 20 బంతుల్లోనే వృద్ధిమాన్ సాహా సెంచరీ



టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సాహిల్ చౌహాన్ అనే ఆటగాడి పేరిట ఉంది. సైప్రస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఎస్టోనియా తరఫున ఆడిన సాహిల్ కేవలం 27 బంతుల్లోనే సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. అయితే, ఓ టీమిండియా మాజీ ఆటగాడు కేవలం 20 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన సంగతి చాలామంది తెలియదు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో జరగలేదు. ఇది ప్రతిష్టాత్మక క్లబ్ మ్యాచ్‌లో జరిగింది. ఇంతటి విస్ఫోటక సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు వృద్ధిమాన్ సాహా. 2018లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ నిర్వహించిన %u%20 టోర్నమెంట్‌లో వృద్ధిమాన్ సాహా కేవలం 20 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్లు తలబడ్డాయి. మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన వృద్ధిమాన్ సాహా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. అంతేకాదు ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి కేవలం 20 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తొలి బంతి నుంచే అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచిన వృద్ధిమాన్ సాహా.. ఈ మ్యాచ్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. దీని ద్వారా అతను 20 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. వృద్ధిమాన్ సాహా చేసిన ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్టు బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ నిర్దేశించిన 152 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7 ఓవర్లలోనే ఛేదించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. 7 సంవత్సరాల క్రితం వృద్ధిమాన్ సాహా చేసిన ఈ పేలుడు సెంచరీ దేశీయ గడ్డపై ఇప్పటివరకు సాధించిన వేగవంతమైన సెంచరీగా రికార్డుల్లోకి ఎక్కింది. సాహా కెరీర్ విషయానికొస్తే.. 2010లో టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేసిన వృద్ధిమాన్ సాహా 40 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఆడాడు. ఈ సమయంలో అతడు 56 ఇన్నింగ్స్‌లు ఆడి 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో మొత్తం 1353 పరుగులు సాధించాడు. అదేవిధంగా, భారత్ తరపున 9 వన్డేలలోనూ వికెట్ కీపర్‌గా ఆడిన సాహా కేవలం 41 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందువల్ల, 2014 తర్వాత అతనికి భారత వన్డే జట్టులో అవకాశం రాలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని రకాల ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు వృద్ధిమాన్ సాహా. ఇప్పుడు బెంగాల్ అండర్-23 జట్టు కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశాడు.

## ఘనంగా దీపావళి జరుపుకున్న భారత క్రికెటర్లు




దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. భారత క్రికెటర్లు సైతం ఈ దీపావళిని ప్రత్యేకంగా జరుపుకున్నారు. దీపావళి సందర్భంగా క్రికెట్ దిగ్గజాలు తమ అభిమానులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఐసీసీ ఛైర్మన్ జై షా సహా పలువురు ప్రముఖ క్రికెటర్లు ఉన్నారు. అదే సమయంలో ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లీ దీపావళి సందర్భంగా ప్రత్యేక మెస్సేజ్ ఇచ్చారు. భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, “అందరికీ దీపావళి శుభాకాంక్షలు! అని ఎక్స్ లో పోస్ట్ చేశాడు. మీ జీవితం వెలుగులు, ప్రేమ, అమిత ఆనందంతో నిండి ఉండాలి” అని రాసుకొచ్చాడు..భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ “వెలుగు, ఆనందం ఉంటే చాలా సానుకూలత. మీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు!” అని శుభాకాంక్షలు తెలిపాడు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటిలోనూ వెలుగు ప్రకాశింపజేయాలి, ప్రతి హృదయంలో శాంతి, ఆనందం నివసిస్తుంది అని పోస్ట్ చేశారు. భారత మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ ఇలా పోస్ట్ చేశారు. దీపావళి దివ్య కాంతి మీ జీవితాలను శాంతి, శ్రేయస్సు, ఆనందంతో ప్రకాశింపజేస్తుంది. మీ అందరికీ ప్రకాశవంతమైన, అందమైన దీపావళి శుభాకాంక్షలు అని లక్ష్మణ్ విషెస్ తెలిపారు.

## బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు

జింబాబ్వే ఆల్ రౌండర్ బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. కేవలం 9.3 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే టాస్ గెలిచి ఆఫ్ఘనిస్తాన్‌పై బౌలింగ్ ఎంచుకుంది. దీని ప్రకారం, మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. కానీ 77 పరుగుల వద్ద 2వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఆఫ్ఘన్ బ్యాట్స్‌మెన్స్ పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఫలితంగా, ఆఫ్ఘనిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 127 పరుగులకు ఆలౌట్ అయింది.ఆఫ్ఘనిస్తాన్ జట్టు తక్కువ స్కోరు సాధించడానికి ప్రధాన కారణం బ్రాడ్ ఎవాన్స్. ఈ మ్యాచ్‌లో ఇవాన్స్ 57 బంతులు వేసి కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు, జింబాబ్వే తరపున ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యల్పంగా 5 వికెట్లు తీసిన రికార్డును కూడా అతను సృష్టించాడు. గతంలో ఈ రికార్డు జింబాబ్వే మాజీ కెప్టెన్ హీత్ స్ట్రీక్ పేరిట ఉండేది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో స్ట్రీక్ 27 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీనితో, జింబాబ్వే తరపున ఒక టెస్ట్‌లో అతి తక్కువ పరుగులకు ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 24 సంవత్సరాల క్రితం నెలకొల్పిన రికార్డును బ్రాడ్ ఎవాన్స్ ఇప్పుడు బద్దలు కొట్టాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి అతను కొత్త చరిత్ర సృష్టించాడు. దీనితో, జింబాబ్వే తరపున అతి తక్కువ పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసిన బౌలర్‌గా బ్రాడ్ ఎవాన్స్ నిలిచాడు.








# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా

## నటి రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. 'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.

# మడాక్ ఫిల్మ్స్ థామా

## రొటీన్‌కు భిన్నంగా సాగిన మూవీ

'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక హారర్ యూనివర్స్‌ను సృష్టించుకుంది ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్. ఇప్పుడీ హారర్ యూనివర్స్‌లోకి రష్మిక – ఆయుష్మాన్ ఖురానాలను తీసుకొచ్చి 'థామా సినిమాను తీర్చిదిద్దింది. అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఆమె బేతాళ జాతి పుట్టుక వెనకున్న కారణమేంటి? ఏ తప్పు చేయడం వల్ల యక్షాసన్ దశాబ్దాలుగా గుహలో బందీగా ఉండాల్సి వచ్చింది? తను బయటకి వచ్చాక ఏం జరిగింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ. మన జానపదాల్లో ఎన్నో బేతాళ కథలున్నాయి. కాకపోతే ఆ జాతి నేపథ్యమేంటి? అదెలా ఆవిర్భవించింది? అన్నది ఎవరికీ పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. ఈ పాయింట్‌ను ఆధారం చేసుకునే ఓ ఫిక్షనల్ హారర్ ఫాంటసీ కథను సిద్ధం చేసుకుంది ఈ చిత్ర బృందం. అయితే ఇది హారర్ జానర్‌లో సాగే చిత్రమైనా దీంట్లో భయం కన్నా ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఆద్యంతం ఓ విభిన్నమైన ప్రేమకథను చూస్తున్న అనుభూతినే పంచుతుంది. దేశంపై దండెత్తడానికి వచ్చిన అలెగ్జాండర్‌ను బేతాళ నాయకుడు యక్షాసన్ అంతమొందించే హారర్ సీక్వెన్స్‌తో సినిమాని ఆరంభించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వెంటనే హీరో పరిచయ సన్నివేశాలతో కథను వర్తమానంలోకి తీసుకొచ్చాడు దర్శకుడు. ఎలుగుబంటి దాడి నుంచి హీరోను కాపాడే ఎపిసోడ్‌తో రష్మిక పాత్రని కథలోకి తీసుకొచ్చిన తీరు.. ఆ తర్వాత వాళ్లిద్దరికీ మధ్య చిగురించే ప్రేమకథ రొటీన్ రొమాంటిక్ లవ్‌ట్రాక్‌లాగే అనిపిస్తాయి. హీరోని బేతాళ జాతి బందీ చేయడం.. వాళ్లు అతన్ని యక్షాసన్‌కు ఆహారంలా గుహలోకి పంపడం.. అక్కడ తనకెదురయ్యే అనుభవాలు ఉత్సుకతరేకెత్తిస్తాయి. నాయకా నాయికలిద్దరూ అక్కడి నుంచి తప్పించుకుని జనజీవనంలోకి వచ్చినప్పటి నుంచి కథలో నవ్వులు మొదలవుతాయి. ముఖ్యంగా తడ్కా బేతాళిని అని.. రక్తం తాగుతుందని తెలిశాక.. ఆ విషయం ఇంట్లో వాళ్లకు తెలియకుండా దాచి పెట్టేందుకు హీరో పడే తిప్పలు ఫన్నీగా ఉంటాయి. ఇక రౌడీలకు బుద్ధి చెప్పే క్రమంలో బేతాళినిగా రష్మిక విజృంభించే తీరు.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిరేకెత్తించేలా చేస్తాయి. ఓవైపు హీరో కూడా బేతాళుడిగా మారడం.. మరోవైపు అతన్ని పట్టుకునేందుకు బేతాళ జాతి వ్యక్తులు రంగంలోకి దిగడం.. మరోవైపు రష్మిక చేసిన ఓ తప్పు వల్ల గుహలో బందీగా ఉన్న యక్షాసన్ బయటకు రావడం



కథలో సంఘర్షణని రెట్టింపు చేస్తాయి. ఇక ఈ కథలోకి భేడియాగా వరుణ్ పాత్రను తీసుకొచ్చిన తీరు.. ఆ పాత్రకు హీరోకి మధ్య ముడిపెట్టిన వైరం థ్రిల్ పెంచేలా ఉంటాయి. ఈక్రమంలోనే తను దేవీ అనుగ్రహంతో థామాగా మారడం కాస్త సినిమాటిక్‌గా ఉంటాయి. మొత్తంగా కథ గమ్మత్తుగా మొదలై గమ్మత్తుగా ముగియడం విశేషం. రష్మక, ఆయుష్మాన్ ఖురానాలు పోటీపడి నటించారు.





# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి. రాజ్–డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.



# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు

## పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య– సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

# శృతి మించుతున్న సోషల్ మీడియా

## హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు

సోషల్ మీడియ అప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లోకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా? అని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.





Printed, Published and Owned by **SHAIK FAREED**, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
22 అక్టోబర్ 2025


# త్రిశక్తి మాత దేవాలయంలో లక్ష్మి కటాక్ష హోమం



- కోరుట్ల త్రిశక్తి మాత దేవాలయంలో లక్ష్మి కటాక్ష హోమం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని గణేశ్ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో 'లక్ష్మీ కటాక్ష హోమం' ఘనంగా నిర్వహించారు.

### సంపద శ్రేయస్సు కోసం..

లక్ష్మీకటాక్ష హోమం అనేది సంపద శ్రేయస్సు సమృద్ధిని పొందడానికి శ్రీ లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి చేసే ఒక పూజా కార్యక్రమమని, ఈ హోమానికి వివిధ రకాల మంత్రాలు తామరపూలు నాణేలు వంటి వాటిని ఉపయోగిస్తారు. ఈ హోమం ద్వారా వ్యాపార అభివృద్ధి ధనలాభం ఇంటిలో సంపద వృద్ధి వంటి ప్రయోజనాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు. లక్ష్మీ కటాక్ష హోమం యొక్క ముఖ్య ఉద్దేశాలు సంపద శ్రేయస్సు భౌతిక సంపద శ్రేయస్సు సమృద్ధిని జీవితంలోకి ఆకర్షించడం వ్యాపార అభివృద్ధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ధన లోటు లేకుండా ఉండటానికి ఈ హోమం జరుపుకుంటారు. లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందడం ఆమె ఆశీర్వాదం కోసం ఇలాంటి హోమం నిర్వహిస్తుంటారు. పూజా పద్ధతులు మంత్ర పఠనం లక్ష్మీ కటాక్ష మంత్రాన్ని జపించడం తర్పణ హోమం చేయడం తామరపూలతో పూజ లక్ష్మీదేవిని తామరపూలతో పూజించడం లేదా నేతిలో ముంచిన తామరపూలను హోమంలో వేయడం వంటివి చేయవచ్చు. 108 రూపాయి నాణేలతో లక్ష్మీదేవిని అలంకరించడం లేదా పూజించడం వంటివి చేస్తారు ప్రసాదంగా పూలు, స్వీట్లను సమర్పించాలి. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు కటుకం రాజశేఖర్, గాజుల రమేష్, అనుమల్ల శంకర్, చింత లక్ష్మీనారాయణ, తాటిపాముల శ్రీనివాస్, దొంతుల నాగరాజు, సిరిపురం రాజ్ కుమార్, ఓలేపు దేవరాజం, లక్కంపల్లి విజయ్, తాటిపాముల మణికంఠ, మిట్టపల్లి రాకేష్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఆఫ్..!

నెలలుగా సిగ్నల్స్ పనిచేయక రోడ్లపై ట్రాఫిక్ జామ్‌లు



- వాహనదారులకు ఇబ్బందులు - ప్రమాదాల భయం
- అధికారుల నిర్లక్ష్యంపై సమాజ్‌వాది పార్టీ నేత ముజాహిద్ ఆవేదన

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో నెలలుగా ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో రోడ్లపై గందరగోళం నెలకొంది. వాహనాల, రద్దీ ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.



### సిగ్నల్స్ ఆఫ్.. రోడ్లపై గందరగోళం

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, కల్లూర్ రోడ్డు, మార్కెట్ రోడ్డు,నంది సర్కిల్ ప్రాంతాల్లో నెలలుగా ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. దీంతో వాహనాలు ఒకదానిపై ఒకటి దూసుకుపోతూ ప్రమాదాలు త్రుటిలో తప్పుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు సురక్షితంగా రోడ్డు దాటలేక ఇబ్బందులు పడుతున్నారు.

### అధికారుల నిర్లక్ష్యంపై ముజాహిద్ మండిపాటు

ఈ పరిస్థితిపై సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు నెలలుగా ఈ సమస్యను పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల ప్రమాదాలు, అసౌకర్యం పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, అన్ని సిగ్నల్స్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

### ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యం

పట్టణ అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల పనులు చేస్తున్న అధికారులు,ప్రజల ప్రాణ భద్రత వంటి ప్రాథమిక అంశాలను మాత్రం విస్మరిస్తున్నారని ముజాహిద్ వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకుని సిగ్నల్స్ మళ్లీ ప్రారంభించాలి అని ఆయన స్పష్టం చేశారు.

# విద్యుత్ బకాయిలు చెల్లించండి..!

పనితీరుతో అధికారుల మెప్పు పొందిన కొలిపాక రాజు

- రండి బాబూ రండి..
- వేములకుర్తి గ్రామంలో మైక్ పట్టుకుని లైన్మెన్ చాటింపు
- విద్యుత్ బకాయిల వసూళ్లలో వినూత్న ప్రయత్నం

**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం ( రాధారపు నర్సయ్య ) :** విద్యుత్ శాఖలో సాధారణంగా బకాయిల వసూలు అంటే హెచ్చరికలు, నోటీసులు గుర్తొస్తాయి. కానీ, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మాత్రం లైన్మెన్ మైక్ పట్టుకుని తిరుగుతూ చాటింపుతోనే బకాయిలు వసూలు చేసే వినూత్న మార్గం ఎంచుకున్నాడు. ఆయన కృషి ఇప్పుడు అధికారులకే ఆదర్శంగా మారింది.

### గ్రామంలో మైక్‌తో తిరిగిన లైన్మెన్ రాజు

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మెన్ కొలిపాక రాజు, ఆదివారం చిన్న మైక్ పట్టుకుని గ్రామంలోని వీధులన్నీ తిరిగాడు. "రండి బాబూ రండి..విద్యుత్ బకాయిలు చెల్లించండి..!" అంటూ ప్రజల్ని అప్రమత్తం చేశాడు. జిల్లా అధికారి సుదర్శనం, డివిజనల్ అధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు, స్థానిక ఎఇ సతీష్ ఆధ్వర్యంలో విద్యుత్ బకాయిల



క్యాంపు నిర్వహించారు. కొంతమంది చెల్లించకపోవడంతో, రాజు మైక్‌తో చాటింపు చేసి స్వయంగా వసూళ్లకు దిగాడు.

### వినూత్న పనితీరుతో ప్రశంసలు పొందిన రాజు

ఆదివారం రోజు సెలవు అని పక్కన పెట్టకుండా విధుల పట్ల అంకితభావంతో రాజు పనిచేయడం అందరినీ ఆకట్టుకుంది. సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా, లైన్ పనుల్లో కార్మికుడిగా కూడా విధులు నిర్వర్తిస్తూ మూలరాంపూర్, బర్దిపూర్, వేములకుర్తి గ్రామాల ప్రజల మన్ననలు పొందుతున్నాడు. రైతులు, కంజూమర్‌లు ఆయనను "మా లైన్మెన్ రాజు గొప్పవాడు" అని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

### ఆదర్శంగా నిలిచిన విద్యుత్ సిబ్బంది

విద్యుత్ శాఖలో ఇలాంటి అంకితభావం ఉన్న సిబ్బంది చాలా అరుదు. లైన్మెన్ రాజు పనితీరు పై ఉన్నతాధికారులు సంతోషం వ్యక్తం చేశారు. బకాయిల వసూలుతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా రాజు చేస్తున్న సేవా కార్యక్రమం ఇప్పుడు ఇతర మండలాల్లోనూ చర్చనీయాంశమైంది.

# టాస్క్ ఫోర్సులో ఘనంగా అమరవీరులకు నివాళి




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) కార్యాలయంలో మంగళవారం టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు సూచనల మేరకు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా అమరవీరులను స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. నివాళులర్పించిన తరువాత టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ మాట్లాడుతూ 1959 అక్టోబరు 21న సీఆర్ పీఎఫ్ డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో చైనా చేసిన మెరుపు దాడుల్లో 16మంది జవాన్లు మరణించిన రోజును సంస్మరణ దినోత్సవంగా జరుపుకంటున్నట్లు తెలిపారు. 2023లో టాస్క్ ఫోర్సు కానిస్టేబుల్ బి. గణేష్ మరణించడాన్ని ఆయన గుర్తు చేశారు. ఈనెల 31వరకు అమర వీరులను సంస్మరిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని విధులను నిర్వహించాలని సూచించారు. దీనికి ముందు డీఎస్పీ ఎండీ షరీఫ్ గత సంవత్సరం దేశ వ్యాప్తంగా మరణించిన అమర వీరుల పేర్లను చదివి వినిపించారు. కార్యక్రమాన్ని ఆర్ఐ సాయి గిరిధర్ నిర్వహించారు. ఆర్ ఎస్ ఐ విష్ణు వర్ధన్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎసీఎఫ్ శ్రీనివాస్, సీఐలు సురేష్ కుమార్, ఖాదర్ భాషా, ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులకు పోటీలు మరియు ప్రతిభావంతుల ఎంపిక

### జడ్పీహెచ్ఎస్. పాములపాడు లో

**నేటి సాక్షి:పాములపాడు అక్టోబర్ 22 :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పాములపాడు నందు 22/ 10 /2025వ తేదీ నాడు ఉదయం 9 గంటలకు మండలము లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల, క్రీడాకారులకు పాములపాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) వారి ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించబడును . కోకో , కబ్బడి, చెస్, యోగా, షటిల్ బ్యాట్ మింటన్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైనటువంటి క్రీడాకారులను ఆత్మకూరు డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయబడును. కావున పోటీల్లో పాల్గొనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పి ఈ టి లు మరియు పిడి లకు తెలియజేయడమేమనగా పోటీల్లో పాల్గొనే విద్యార్థుల క్రీడా లిస్టును మరియు మిడ్ డే మీల్స్ సంబంధించిన ఫారమ్స్ ను మీవెంట తీసుకు రాగలరు బాలాజీ నాయక్ ఎంఈఓ 1గారు, సుభాషిని దేవి ఎంఈఓ 2గారు, శ్రీధర రెడ్డి హెచ్ఎం గారు .రాజశేఖర్ గారు పిడి ఎస్ జి ఎఫ్ పాములపాడు మండల కో ఆర్డినేటర్ పాల్గొన్నారు..

# ఖబ్రస్తాన్‌కు ప్రహరీ నిర్మించాలి

### మంత్రికి విన్నవించిన డీవైసీసీ ప్రధాన కార్యదర్శి అజీమ్



**నేటిసాక్షి, కరీంనగర్ టౌన్ :** కొత్తపల్లి ఖబ్రస్తాన్‌కు ప్రహరీ నిర్మించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ మంగళవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ కొత్తపల్లిలోని నాలుగు ఎకరాల్లో ఉన్న దర్గా హజ్రత్ సయీద్ అహ్మద్‌షా వలీ రహ్మతుల్లా అలయ్, దర్గా హజ్రత్ సయీద్ హబీబ్‌షా వలీ రహ్మతుల్లా అలయ్ వద్ద ప్రహరీ లేకపోవడంతో అన్యాక్రాంతం అయ్యే ప్రమాదముందన్నారు. చుట్టూ గోడ లేకపోవడంతో పశువులు సం చరించడం, చెత్త పడేస్తుండడంతో తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. ఖబ్రస్తాన్ అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు, శుభ్రంగా ఉంచేందుకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పెన్షనర్ల ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా తెలంగాణ పండుగలు –సంప్రదాయాలపై టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రసంగించారు. అనంతరం జిల్లా లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 12 మంది రిటైర్డ్ ఉద్యోగులకు దీపావళి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు బొల్లం విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, సత్యనారాయణ,ఎం. డీ. యా కూబ్, పి. అశోక్ రావు,సంయుక్త కార్యదర్శులు విఠల్, కట్ట గంగాధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు మురళి, రాయికల్ అధ్యక్షులు వై. వేణు గోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం. డీ.యా కూబ్, కార్యదర్శి వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బురుజు గడ్డ శ్రీ ఆంజనేయస్వామికి పూజలు

### ధన్వాడలో అన్నదాన కార్యక్రమం....



**నేటి సాక్షి నారాయణపేట** జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మంగళవారం నాడు శ్రీశ్రీశ్రీ బురుజు గడ్డ ఆంజనేయస్వామికి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాల నిర్వహించారు. గంగా భక్తులకు పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
22 అక్టోబర్ 2025

# ప్రాణాల మీదకు తెచ్చిన సేల్ డిడి

**యామాపూర్ మాజీ ఉపసర్పంచ్ భర్త జనార్దన్ ఆత్మహత్యాయత్నం**

- అప్పుకోసం 82 గుంటల భూమి సేల్ డిడి
- ఇచ్చిన అప్పు రు.11 లక్షలు
- చెల్లించిన అప్పు రూ.8.30 లక్షలు
- మరో రూ.25 లక్షల డిమాండ్ చేయడంతో నిద్రమాత్రలు మిగిన జనార్దన్
- జనార్దన్ ను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువాడి నర్సింగరావు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**అవసరాన్ని కోసం అప్పు తీసుకుంటే.. ఇదే అదనుగా భావించిన అప్పు ఇచ్చిన మహానుభావుడు తనకున్న భూమిని సేల్ రెడీ చేసుకుని అధిక వడ్డీని వసూలు చేయడంతో పాటు మరో 25 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన చోటు చేసుకుంది.

### యామాపూర్ లో జరిగిన దా'రుణం'

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎలేటి సుజాత భర్త ఎలేటి జనార్దన్ గత నాలుగు సంవత్సరాల క్రితం మెట్ పల్లి కి చెందిన వడ్డీ వ్యాపారి గట్ల గణేష్, గట్ల లవణ్యల వద్ద మొదట రూ.5 లక్షలు అప్పుగా తీసుకున్నారు. సంవత్సరం గడిచిన తర్వాత వడ్డీకి వడ్డీ వేసి తన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని బెదిరించడంతో యామాపుర్ గ్రామ శివారులోని 82 గుంటల భుమిని సుమారు రుపాయలు రూ.60 లక్షల విలువగల భూమిని సేల్ డిడి చేశారు. అప్పుడు రూ.11 లక్షల అప్పు ఇచ్చినట్లు లెక్క చెప్పాడు. జనార్ధన్ ఎప్పటికప్పుడు నెలనెలా వడ్డీ ఇచ్చే క్రమంలో ఏనాడు ఆగలేదు. తన భూమి తనకు రిజిస్ట్రేషన్ చేస్తే డబ్బులు ఇచ్చేస్తానని చెప్పిన సదరు వ్యక్తి పది రూపాయల వడ్డీ చొప్పున లెక్క చేసి రూపాయలు రూ.25 లక్షలు డిమాండ్ చేయటం ప్రారంభించాడు. వెంటనే రూ.25 లక్షలు ఇస్తేనే భూమి ఇస్తానని లేనిపక్షంలో గ్రామానికి వచ్చి గొడవ చేస్తానని బెదిరించడంతో చేసేదేమీ లేక శనివారం రాత్రి జనార్దన్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. వెంటనే గమనించిన బంధువులు మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. అదివారం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చి చికిత్సను అందిస్తున్నారు.

### వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి..

అవసరం కోసం అప్పు తీసుకుంటే ఇష్టం వచ్చినట్లుగా వడ్డీ వ్యాపారులు వడ్డీ వసూలు చేస్తూ బ్లాక్మెయిల్ చేసి డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారు. సదరు వడ్డీ వ్యాపారుల ఉచ్చులో చాలామంది ఉన్నారు. సేల్ డిడి పేరిట భూములను రిజిస్ట్రేషన్ చేయించుకొని అప్పులు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారు. అలాంటి వారిపై పోలీసులు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయ్యాలి. బాధ్యతలు నుండి దరఖాస్తులు తీసుకొని కేసులు నమోదు చేయ్యాలని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### జనార్ధన్ ను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

యామాపుర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎలేటి సుజాత భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి జనార్దన్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటన తెలుసుకొని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జనార్దన్ పరామర్శించారు. అధర్యపడవద్దని ధైర్యంగా ఉండి పోరాటం చేయాలని జనార్దన్ కు దైర్యం చెప్పారు. వడ్డీ వ్యాపారుల ఉచ్చులోపడ్డ జనార్దన్ తో పాటుఇంకా ఎవరైన బాధితులు ఉంటే రక్షించాలని మెట్ పల్లి సిఐ అనిల్ ను నర్సింగరావు కోరారు. ఇక్కడ డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అకుల లింగరెడ్డి, మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేందర్, మార్కెట్ కమిటీ ఉపధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కి రాళ్లకత్వ గ్రామ వార్డు విభజన పై వినతి



**నేటి సాక్షి (జిన్నారం) :**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ గ్రామా వార్డు విభజనపై ప్రజల్లో ఆందోళన, మున్సిపల్ పరిధిలో కొత్తగా చేపట్టిన వార్డుల విభజనపై స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వార్డుల పునర్విభజనలో తప్పులు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రాలకత్వ స్థానిక నాయకులు మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. వార్డులో సరిహద్దులు సరిగ్గా నిర్ణయించకపోవడంతో పాత కాలనీలు గ్రామాలు విభిన్న వార్డులుగా విడిపోయాయని వారు పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలు సౌకర్యాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రజలు సూచనలు తీసుకుని సరైన మార్పులు చేయాలని స్థానిక నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కి రాళ్లకత్వ గ్రామస్తులు వార్డు విభజన తమ డిమాండ్లను వారికి వివరించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందించి త్వరలోనే విభజనపై స్పష్టమైన మార్పులు చేర్పులు చేసి పై అధికారులకు పంపిస్తానని గ్రామస్తులకు తెలిపారు. సందర్భంగా జిన్నారం మున్సిపల్ కమిషనర్, సానుకూలంగా స్పందించినందుకు రాళ్లకత్వ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నేటి సాక్షి (జిన్నారం) :** జిన్నారం మున్సిపాలిటీ ఊట్ల, దాదిగూడెం గ్రామానికి చెందిన దాది సత్యనారాయణ కొంతకాలం క్రితం అనారోగ్యంతో శాస్త్ర చికిత్స చేసుకోవడం జరిగింది వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంగళవారం జిన్నారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 60 వేలరూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఊట్ల మాజీ సర్పంచ్ జింకల శివరాజ్, ఊట్ల ఉపసర్పంచ్ జింకల రవి, బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, బొంతపల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ పూజారి కృష్ణ, శంకరయ్య, నరేందర్ మహేందర్ రెడ్డి, నందు గౌడ్, నర్సింగరావు, గంగు రాజు, మహేష్, విష్ణుమూర్తి, బాలేష్, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# పొద్దుతిరుగుడు విత్తనాలు సబ్సిడీ పై సరఫరా చేసిన ఏవో కిరణ్మయి

**రైతు వేదికలో 100% సబ్సిడీపై పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ**



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ):** గన్నేరువరం మండల కేంద్రంలో రైతు వేదికలో 100% సబ్సిడీపై పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేసినట్లు మండల ఏవో కిరణ్ మై తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం తిరుపతి కాంతా లా, అంజిరెడ్డి ముడికే బాలరాజ్ ఏ ఈ ఓ ప్రశాంత్, ఏఈఓ, అనుష రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆర్పీఐ పార్టీ అభ్యర్థి పబ్బతీ శ్రీకృష్ణకు "బి" ఫారం అందజేత



- పార్టీ జాతీయ అధ్యక్షుడు దీపక్ భౌ నీకల్ జీ చేత ఫారం జారీ
- రాష్ట్ర అధ్యక్షుడు కర్రె రవీందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- ప్రచార కార్యాచరణకు శ్రీకృష్ణ సన్నద్ధం

**నేటి సాక్షి - తెలంగాణ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ఆర్పీఐ (అంబేద్కర్) పార్టీ బరిలోకి దిగింది. జూబ్లీహిల్స్-61 అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థిగా పబ్బతీ శ్రీకృష్ణ పేరును అధికారికంగా ప్రకటిస్తూ పార్టీ నాయకత్వం 'B ఫారం అందజేసింది. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

### పార్టీ రాష్ట్ర కార్యాలయంలో..

హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆర్పీఐ (అంబేద్కర్) పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ దీపక్ భౌ నీకల్ జీ, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ పాటిల్ జీ చేత 'B ఫారం జారీ చేయబడింది. రాష్ట్ర అధ్యక్షుడు కర్రె రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దక్షిణ భారత దేశ అధ్యక్షుడు (లీగల్) యలమంచిలి శేషగిరిరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడేటి పాల్ తదితరులు హాజరయ్యారు.

### ప్రచారంలో దూసుకెళ్లేందుకు సిద్ధమైన అభ్యర్థి

Bఫారం అందుకున్న అనంతరం పబ్బతీ శ్రీకృష్ణ మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ఈ ఎన్నికను వేదికగా చేసుకుంటానని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం, యువత సమస్యల పరిష్కారం కోసం తాను బరిలోకి దిగుతున్నానని తెలిపారు. పార్టీ నాయకత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపిన ఆయన, రాబోయే రోజుల్లో బలమైన ప్రచార కార్యక్రమం ప్రారంభిస్తానని ప్రకటించారు.

# శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యం





- సమాజానికి పోలీసుల సేవలు చిరస్మరనీయం
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ ఎందరో పోలీసులు అమరులయ్యారని వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతీయేటా అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుటున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళు లర్పించారు.

### పోలీసులపై నమ్మకం వల్లే ప్రజలు కంటినిండా నిద్ర

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మనం సమాజంలో శాంతియుతంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామంటే బోర్డర్స్‌లో పనిచేస్తున్న సైనికులు గాని, సమాజంలో 24 గంటల పనిచేస్తున్న పోలీసు వారే కారణమన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
22 అక్టోబర్ 2025


# 21వ శతాబ్దపు అదృశ్య నాడి గూగుల్

- దేశ తూర్పు డిజిటల్ విప్లవానికి నాయకత్వం వహించనున్న విశాఖ
- గూగుల్ రాకతో మారనున్న ఆంధ్రప్రదేశ్ భవిత...
- భవిష్యత్తును హోస్ట్ చేసే గిగావాట్
- నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగావకాశాలు
- మరిన్ని ఆర్థిక ప్రయోజనాల నాంది పలికిన ఈ దీపావళి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఉద్ఘాటన



**నేటీ సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** 21వ శతాబ్దపు అదృశ్య నాడి గూగుల్ అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. భారతదేశ తూర్పు డిజిటల్ విప్లవానికి విశాఖపట్నం నాయకత్వం వహించనుందని తెలిపారు. గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ భవిత మారనుందని ఆయన ఉద్ఘాటించారు చేశారు.గ్రీన్ డిజిటల్ పవర్ కి ఏపీ నమూనా రాష్ట్రంగా ఆవిర్భవించగలదని అభిప్రాయపడ్డారు. గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్న నేపథ్యంలో దీపావళి పర్వదినాన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు.ఇంత గొప్ప ప్రాజెక్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఆయన మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.దీనికి కారణమైన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులకు ధన్యవాదాలు తెలపడంతో పాటు దీపావళి శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ప్రపంచానికి భారతదేశం ఓ గుండె లాగా గూగుల్ సేవలు అందించస్తూ..,దేశ తూర్పు సముద్ర తీరాన్ని పునర్నిర్వచించగల ఇంజన్ లా పనిచేస్తుందన్నారు.డిజిటల్ యుగం రిఫైనరీగా విశాఖ పట్నం మారడానికి సిద్ధంగా ఉందన్నారు. ఒక గిగావాట్ సెంటర్ అనేది పవర్ ప్లాంట్ కి సమానమైన సాంకేతికతో కూడిన 21వ శతాబ్దపు అదృశ్య జీవనాడిగా వినియోగింపబడుతుందని చెప్పారు. కేవలం నిర్మాణంలోనే దాదాపు 1,700 మంది కార్మికులు పని చేస్తారనీ.., స్థానిక యువతకు స్థిరమైన జీవనోపాధిని, శిక్షణను అందిచి, నిరుద్యోగ యువత ఉజ్వల భవితకు బాటలు వేయనుందన్నారు. సాంకేతిక, పరిపాలనా.., నిర్వహణ పాత్రలలో శాశ్వత స్థానాలను కలిగి ఉంటుందని చిత్తూరు ఎంపీ తెలిపారు. విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థ ఓడరేవులు, తయారీ వంటి సాంప్రదాయ పరిశ్రమలకు మించి వైవిధ్యభరితంగా మారడంతో పాటు డిజిటల్ ఎక్సలెన్స్ కేంద్రంగా రూపాంతరం చెందనుందన్నారు.ఇది మరింత ఆశాజనకంగా ఉంటుందని, డేటా సెంటర్‌లలోని అనేక కార్యాచరణ ఉద్యోగాలు సంవత్సరానికి 100,000 కంటే ఎక్కువ సృష్టించేందుకు వీలవుతుందన్నారు. కొన్ని అధికారిక డిగ్రీలు, నైపుణ్యాలు, నిబద్ధత అవసరమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధారిత ఉపాధి నుంచి నైపుణ్యం-ఆధారిత శ్రేయస్సుకు ఈ మార్పు ఆంధ్రప్రదేశ్.. వెలుపల ఉన్న యువతకు కొత్త తరం స్ఫూర్తిని స్తుందన్నారు. గూగుల్ క్లౌడ్ రాకతో ఆంధ్రప్రదేశ్లో సాంకేతిక విప్లవం ప్రారం భమైందనీ.., నవ్యాంధ్రప్రదేశ్ సాంకేతిక రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ దాదాపు 15 బిలియన్ డాలర్లు.. (రూ.1.33 లక్షల కోట్ల) పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబోతోందనీ.., ఇది కేవలం పెట్టుబడి కాదనీ.., భవిష్యత్ ఆంధ్రప్రదేశ్కు బలమైన పునాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఫలితంగా ఈ అద్భుతమైన గ్లోబల్ పెట్టుబడి సాధ్యమైందన్నారు. 12 నెలల నిరంతర కృషితో, జాతీయ విధానాల్లో మార్పులు చేయించి రాష్ట్రానికి ఈ అవకాశాన్ని తీసుకురావడం మంత్రి లోకేష్ నాయకత్వం, సమర్థతకు నిదర్శనమని కొనియాడారు.విశాఖలో ఏర్పడబోయే సబ్ సీ కేబుల్ నెట్వర్క్ అంతర్జాతీయ కనెక్టివిటీకి నూతన గమ్యం కానుందని,. వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలపై దీని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బాటలు వేస్తుందని తెలియజేశారాయన.భవిష్యత్తును హోస్ట్ చేసే గిగావాట్ కేంద్రంగా విశాఖపట్నం మారనుందని, భావితరాలకు.., నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగావకాశాలకు కేంద్ర బిందువు అవుతుందని చెప్పారు. ఒక మాటలో చెప్పాలంటే ఇది సామాజిక మేలుకొలుపుగా పరివర్తనం చందనుందన్నారు. దీపావళి పర్వదినాన మరిన్ని ఆర్థిక ప్రయోజనాల నాంది పలికి, గొప్ప సంస్కరణగా.., ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చి.. ప్రజల జీవితాలలో వెలుగులు నింపే ప్రాజెక్టుగా గూగుల్ తన ప్రస్థానాన్ని కొనసాగించనుందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.అంతేకాకుండా గూగుల్ క్లౌడ్ రాక ఆంధ్రప్రదేశ్ భారత టెక్నాలజీకి నూతన శక్తి కేంద్రంగా నిలవబోతుందనీ., ఇది కేవలం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశానికి గర్వకారణమైన మైలురాయిగా,. ప్రపంచ "సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం" వైపు చూడటానికి ఇదే కారణమని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక అడుగు -భవిష్యత్ తరాలకు ఆశ, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం నింపే డిజిటల్ ఆంధ్రప్రదేశ్ వైపు తొలి అడుగు పడిందన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం





- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్
- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పరామర్శ.

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించి,అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన ఎస్పీ. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని,దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్ర మానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ, 2k రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి, శ్రీనివాస్, నటేష్,ఆర్.ఐ రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు ,పోలీస్ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశ లోకకల్యాణం కోసం పాదయాత్ర!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** తిరుపతి జిల్లా కుప్పం గ్రామానికి చెందిన పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ తమ గురూజీతో కలిసి 100 రోజుల మహాయాత్ర కార్యక్రమంలో భాగంగా గిర్నార్ పర్వతంలో అక్టోబర్ 18న ముగుస్తుంది దేశం మొత్తం ఆధ్యాత్మిక ఉత్సాహంతో మునిగిపోయేలా, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ తమ ఆధ్యాత్మిక గురూజీతో కలిసి చేసిన 100 రోజుల పాదయాత్ర భక్తి, ధర్మం, సేవలతో అద్భుతమైన చరిత్ర సృష్టిస్తోంది.2025 జూలై 10న గురుపౌర్ణమి రోజున ప్రారంభమైన ఈ పవిత్ర పాదయాత్ర, మొత్తం సుమారు 1800 కిలోమీటర్ల దూరంను కవర్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల పరిధిలో ఈ యాత్ర కొనసాగి, 2025 అక్టోబర్ 18న గిర్నార్ పర్వతం వద్ద మహాసమాప్తి చెందితుందని స్వామీజీ తెలిపారు ఈ యాత్ర యొక్క ప్రధాన ధ్యేయం ౼ "లోకకల్యాణం", అంటే ప్రపంచంలోని ప్రతి జీవరాశి శ్రేయస్సు, సమాజ శాంతి, దేశాభివృద్ధి.స్వామీజీ ఈ యాత్ర ద్వారా దేశ ప్రజలకు ఈ సందేశాన్ని అందించారు:"భారతదేశం భౌతికంగా మాత్రమే కాదు, ఆధ్యాత్మికంగా కూడా ఎదగాలి. పతి మనిషి తనలోని దైవాన్ని గుర్తించి, సమాజానికి మేలు చేసే మార్గంలో నడవాలి."ప్రతి రాష్ట్రంలో వేలాది మంది భక్తులు దీపారాధనలతో, పుష్పవర్షాలతో స్వామీజీని ఆహ్వానించారు. గ్రామీణ ప్రజలు స్వామీజీ ఆశీస్సులు పొందడానికి భారీగా తరలివచ్చారు.

## భక్తి, సేవ, ధర్మం - యాత్ర యొక్క త్రిమూర్తి స్ఫూర్తి

స్వామీజీ గారి పాదయాత్ర కేవలం ఆధ్యాత్మిక యాత్ర కాదుబీ ఇది జీవిత విధానం, సమాజానికి మేలుచేయాలనే సంకల్పం.యాత్రలో స్వామీజీ గోసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సనాతన ధర్మ విలువలు, సేవా తత్వం వంటి అంశాలపై ప్రవచనాలు చేశారు."లోకకల్యాణం అనేది కేవలం మతపరమైన పదం కాదుబీ అది మనిషి హృదయపరమైన బాధ్యత.ప్రతి జీవి సుఖంగా ఉండడం మన అందరి ధర్మం." ౼ పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ

## గిర్నార్ -యాత్ర ముగింపు, కొత్త ఆరంభం

ఈ సందర్భంగా స్వామీజీ "భారత ప్రగతి %-% భౌతికం, ఆధ్యాత్మికం రెండింటిలోనూ సమానంగా సాగాలి" అనే సందేశాన్ని దేశానికి అందించనున్నారు.గిర్నార్ పర్వతం ౼ దత్తాత్రేయ స్వామి, గోపాలకృష్ణుడు, మహాదేవుడు పాదస్పర్శతో పుణ్యమైన స్థలం ౼ ఈ మహాయాత్ర ముగింపుతో భారత ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి సాక్ష్యంగా నిలుస్తుంది స్వామీజీ ఆశీర్వచనం ఈ పాదయాత్రలో ప్రతి అడుగు భారతమాత శ్రేయస్సుకోసం.ప్రతి శ్వాస సర్వజీవ మంగళార్థం.ప్రతి ప్రణాళిక లోకహితానికి అంకితం. సర్వే జనాః సుఖినో భవంతు ౼ ఇదే మా యాత్ర సారాంశం.

## భక్తుల స్పందన

యాత్ర సాగిన ప్రతి ప్రాంతంలో భక్తుల స్పందన ఉత్సాహభరితంగా ఉంది.ప్రజలు దీన్ని ఒక లి"భారతీయ ఆత్మయాత్ర"లిగా అభివర్ణిస్తున్నారు."స్వామీజీ పాదస్పర్శతో మా గ్రామం పుణ్యమైంది" అంటూ భక్తులు ఆనందం చెందారు .

## సారాంశం

పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ గారి ఈ 100రోజుల పాదయాత్ర కేవలం ఒక భక్తి యాత్ర కాదు ఇది భారత భవిష్యత్తును ధర్మమార్గంలో నడిపించే ఆధ్యాత్మిక ఉద్యమం.దేశంలోని ప్రతి హృదయంలో లోకకల్యాణం అనే దీపాన్ని వెలిగించాలనే సంకల్పం ఈ యాత్ర వెనుక ముఖ్య ఉద్దేశం

# నేడు పేటకు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రాక

### పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ సలీం



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 21 :** నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,ప్రజా ప్రతినిధులకు మాజీ ప్రజాప్రతినిధులకు, వార్డు అధ్యక్షులకు, మహిళా, యూత్, బీసీ, యస్సి, ఎస్టీ,మైనార్టీ నాయకులకు అందరికీ నమస్కారం.అందరికి తెలియచేయునది ఏమనగా :22న బుధవారం రోజునా మన గౌరవ ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి గారు ఉదయం 11.00 గంటలకు నారాయణపేట పట్టణంలొని కొండారెడ్డి పల్లి చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు వదిలే కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ సలీం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొంటారు. అనంతరం 12.30 ని.లకు ఆర్డివో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు.కావున ఈ కార్యక్రమాల్లో మీరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరనైనది.

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడి ని అభినందించిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** గొల్లపల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపట్నంలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.మల్లేష్ బాటని విభాగం లో ఇథనోమిడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మరియు జిల్లా విద్యాధికారి రాము అభినందించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు.

# ఇదేనా పరిశుభ్రత...?

### కబరస్థాన్ ప్రధాన రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగునీరు


### పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని బంగారుగడ్డ కబరస్థాన్ ప్రధాన రోడ్డుపై చిన్నపాటి వర్షానికే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కబరాస్థాన్ ఎదుదూరుగా ఉన్న ప్రధాన రహదారిపై సరైన డ్రైనేజీ లేక చిన్నపాటి వర్షానికే నీరు రోడ్లపై నిలచి, వాహనాలు మురుగునీటిలో కిందపడి ఎన్నో ప్రమాదాలు జరగడమే కాకుండా, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సీజన్ వ్యాధులపై ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్న, ఈ డ్రైనేజీలు లేక రోడ్డుపైనే మురుగునీరు ప్రవహించడంతో, ఆ మురుగునీరు ఎటు పోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు నిత్యం ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి, డ్రైనేజీ ని ఏర్పాటు చేసి, ప్రజల ఆరోగ్యం కాపాడాలని ప్రజాసంఘాల నేతలు, వాహదారులు కోరుతున్నారు.

# హాట్రిక్ ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హాట్రిక్ ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ పుట్టినరోజు సందర్భంగా జీడిమెట్లలోని వారి నివాసంలో మాజీమంత్రి వర్యులు జగదీశ్ రెడ్డి మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి

- పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్-ACS రాజు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరవీరుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ , దేశ భద్రత, సమగ్రత, సమైక్యతకోసం అసువులు బాసినపోలీసు సిబ్బందికి దేశం తరఫున అంకిత భావంతో ఘననివాళులు అర్పిస్తున్నం అన్నారు.పోలీసు స్మారకంపై అమరుల పేర్లు 130కోట్ల దేశవాసుల మనోభావాలకు ప్రతీకలు పోలీసు అమరవీ-రులు ప్రతి రక్తపు బిందువూ దేశ ప్రగతికి బాటలు వేసింది అమరవీరుల త్యాగాల ఫలితంగా మనమంతా ప్రశాంతంగా నిద్రపోతున్నాం.పండుగల్లో కూడా పోలీసులు నిర్విరామంగా పనిచేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచామల్లు, నారేందుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజన్న, వేముల దేవరజం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ , కొత్తాకొండ బాలన్నా, బాషెట్టి ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి,ఒడ్డపెల్లి మురళి, గడసు భుమన్న, కృష్ణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అందెల ఆగమయ్య గారికి నివాళులు

నివాళులు అర్పించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తండ్రి శ్రీ అందెల ఆగమయ్య పార్థివ దేహానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణారెడ్డి పైడి రాకేష్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మాజీ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు..హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు శ్రీరాములు గారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# బోర్ల నుంచి పారుతున్న పాతాళ గంగమ్మ

పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు....



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 21 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో మంగళవారం పాతాళగంగ పైకి పారుతుంది. కిష్టాపురం గ్రామ రైతులు సంతోషిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆధ్వర్యంలో పంపిణీ చేసిన మూడెకరాల భూమిలో ఇటీవల వేసిన బోర్లలో పాతాళ గంగమ్మ పైకి పారడంతో రైతులు సంతోషిస్తున్నారు. దీంతో పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చేసిన సహకారం మర్చిపోమని రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దీపావళి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి మరియు టిపిసిసి జనరల్ సెక్రెటరీ పీసరి మహిపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్నలిమాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

# పోలీసు అమర వీరులకు నివాళి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 21 :** పోలీసు అమరవీరులకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఘన నివాళి లభించింది మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాంభూపాల్ ప్రసంగిస్తూ నిత్యం ప్రజల కోసం ఆరాటపడే పోలీసులు సమాజంలో అందరికీ ఆదర్శప్రాయులన్నారు కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా సమాజంలో ప్రాణ మాన ధనానికి రక్షణ కల్పించడమే పరమావధిగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు అనంతరం అసువులు బాసిన పోలీసు వీరుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వరరావు పి.ఎస్.ఐ మణికంతేశ్వర రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధం కండి



- నవంబర్ 3న మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధం కండి.. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.. రమేష్ బాబు

**నేటి సాక్షి:ఆత్మకూరు అక్టోబర్ 21 :** మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేక సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా నవంబర్ 3వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే మెరుపు సమ్మె నిర్వహిస్తున్నామని సమ్మెకు సిద్ధం కావాలని లిఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు, సీపీఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్ లు పిలుపునిచ్చారు.. మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం పై బిసన్న అధ్యక్షతన మున్సిపల్ మేనేజర్ కు సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు జరిగిన పిఆర్సి ప్రకారం వేతనాలు పెంపుదల చేయాలని, పేరిగిన జనాభా కనుగుణంగా ప్రతి మున్సిపల్ లో వర్కర్స్ ను పెంపుదల చేసి డైలీ వేజ్, పార్ట్ టైం కార్మికులను ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల మీద ఎన్నిసార్లు చర్చించిన సమస్యలు పరిష్కారం కాలేదని ఇది మాటికి ప్రభుత్వ తప్పిదమేనని ప్రభుత్వమే సమ్మెకు ప్రోత్సహించే రీతిలో సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. కార్మికులు చనిపోయిన వారి కుటుంబాల వారిని హౌసింగ్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో తీసుకోవాలన్నారు.. 2023 సమ్మె ఒప్పందంలో పెంచిన వేతనాలను ఏమాత్రం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని లేని యెడల నవంబర్ 3వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హేచ్చరించారు.. అక్టోబర్ 23వ తేదీన మున్సిపల్ కార్యాలయాల దగ్గర ధర్నా 25వ తారీఖున బైక్ ర్యాలీలు 27 తేదీన అనంతపురం ఆర్డీ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమ్మె జరగక మునుపే సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని లేక పక్షంలో మెరుపు సమ్మె తప్పదని వారి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగరాజు,రాజు శ్రీరాం, దొరస్వామి, నరసింహుద్, చిన్న నందయ్య, శంకర్ రావ్, రాజ్, దానెమయ్య బట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం

- శాంతియుత సమాజం, పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం
- పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.
- పేట జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్
- అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.







**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 21 :** విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమ-రవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు.పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ...**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24ఐ7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఏక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే రియాక్ట్ అయి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాలకు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా ఈరోజు నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమ-రులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించడం జరిగింది అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా ప్రభుత్వం పాటిస్తోంది చెప్పారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం. ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాభావంతో పని చేస్తుంది. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమ-రవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు.అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 191 మంది పోలీసులు అమ-రులయ్యారు.నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారు వారి కుటుంబ సభ్యులకు పోలీసు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ నరసింహ, సిఐలు శివశంకర్, రామ్ లాల్,రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, నవీద్, బాలరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రమేష్, సునిత, అశోక్ బాబు, లు శివశంకర్ శిరీష, మద్దయ్య శ్వేత, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
22 అక్టోబర్ 2025


# అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** 'సనాతన ధర్మ ప్రచార సమితి' ఆధ్వర్యంలో 'అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ'లో భాగంగా ఆశ్వయుజ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోరుట్ల అయ్యప్పగుట్ట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట అన్నపూర్ణ మాతకు, తదుపరి గోమాతకు పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 1100 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకతగా, పర్యావరణ హిత దృక్పథంతో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడటం జరిగింది. కార్యక్రమానికి సుమారు 350 మంది సభ్యులు సమిష్టి సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని వివిధ కూడళ్లలో ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని, ఈ సత్కార్యం ద్వారా పితృదేవతల అనుగ్రహం లభించి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. "అన్నదానం మహాదానం" అనే సూత్రాన్ని ఆచరణలో పెడుతూ, భక్తి, సేవా భావం, పర్యావరణ పరిరక్షణల సమ్మిళితంగా ఈ కార్యక్రమం కోరుట్లలో ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, అన్నపూర్ణ అన్నప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాడిగే మహేష్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, మరియు సేవలో భాగంగా ఆడెపు నరేష్,దాసరి నరేష్, గ్యాదె సాయికృష్ణ, వనపర్తి లింగయ్య, నల్ల లక్ష్మీ నారాయణ,ఎలిమి శంకర్, వనపర్తి ఆంజనేయులు, తాటికొండ కృష్ణప్రహ్లాద్, లింగమూర్తి, చెన్న రవి, తడుక రాజు,మహేష్, కొత్త గణేష్ ,లోకేష్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన

- అభివృద్ధి పథంలో కూసుమంచి మండలం..
- కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..



**నేటి సాక్షి పాలేరు, అక్టోబర్ 21:** పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్నదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ. 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు రూ. 3 కోట్లతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో రూ. 34 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి రూ. 5 లక్షలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో మొత్తంగా రూ. 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో రూ. 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి రూ. 46 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి రూ. 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో.. అట్టహాసంగా నరకాసుర వధ..!



- 20 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో ప్రతిమ
- శివకాశి నుంచి వచ్చిన 10 కార్మికులచే ప్రతిమ తయారీ
- 2 లక్షల టపాకాయలతో ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు
- దీపావళి వేడుకల్లో పాల్గొన్న చెవిరెడ్డి కుటుంబీకులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి రూరల్ :** రకరకాల టపాకాయల మోతలు.. రంగురంగుల వెలుగులతో కళ్లు మిరమిట్లు గొలిపేలా కాంతులు.. దిక్కులు పిక్కటిల్లేలా టాపాసుల శబ్దాలు.. భక్తుల కోలాహలం మధ్యన కళ్లెదుటే నరకాసురుడి దహనం.. ఇళ్ల ముంగిట దీపపు కాంతులతో తుమ్మలగుంటలో నరక చతుర్ధశి వేడుకలు సోమవారం అత్యంత వేడుకగా జరిగాయి. చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతి ఏటా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నరక చతుర్ధశి రోజున నరకాసురవధ నిర్వహించడం ఆనవాయితీ. గత 18ఏళ్లుగా జరిపించే ఆ నరకాసుర వధ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో 52 రకాలతో కూడిన 2 లక్షల టపాకాయలను ఉపయోగించి నరకాసురుని ప్రతిమను ఆకట్టుకునేలా తయారు చేశారు. 20 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో తమిళనాడు రాష్ట్రం శివకాశి నుంచి వచ్చిన 10 మంది కార్మికులు ప్రత్యేకంగా తెప్పించిన టపాకాయలతో నరకాసురుడి ప్రతిమను రూపొందించారు. ఆ ప్రతిమను తయారు చేయడానికి 7రోజుల పాటు శ్రమించి తయారు చేశారు. ఆలయం ముందు నరకాసురుని ప్రతిమను నిలబెట్టి ముందుగా పూజలు చేసిన తరువాత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతులు మీదుగా నరకాసురుని ప్రతిమ దహనానికై దీపంతో ముట్టించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, తుమ్మలగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జయచంద్రా రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు తులసీరెడ్డి, గణపతిరెడ్డి, బుజ్జిబాబులతో పాటు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు.

### చెడుపై సాధించిన విజయానికి ప్రతీకగా...

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటున్నారని తుడా మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆలయం నిర్మించినప్పటి నుంచి ప్రతి ఏటా ఆలయం వద్ద ఘనంగా దీపావళి పండుగ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. దీపావళి పర్వదినాన ప్రజలందరికీ నరకాసురవధ ఎందుకు జరిగింది, ఎలా జరిగిందన్న విషయాలను తెలియ పరచడానికి ఈ ఘట్టం ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి ఏటా జరిగే దీపావళి వేడుకల్లో ప్రజలం దరితో సంతోషంగా గడిపే తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షకట్టి అక్రమ కేసులో 125 రోజులుగా జైలులో నిర్బంధించడం తమ మనసును బాధిస్తోందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. దీపావళి పండుగ వేళ ఆయనను జనం మధ్యన లేకుండా చేశారన్న బాధ తప్ప ఆయన ఆదేశాలతో ఆలయం వద్ద ఏలాంటి కార్యక్రమాలు ఆగకుండా నిర్విఘ్నంగా పూర్తి చేస్తున్నామన్నారు. అంతకుముందుగా తమ ఇంటి వద్ద ఆయుధపూజను ఘనంగా నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు వాహనాలకు హారతులు పట్టి ముందుకు కదిలించారు.

### వేద పాఠశాలలో దీపావళి సంబరాలు

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంకు అనుబంధంగా నడిపే వేదపాఠశాలలో చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు ప్రత్యేకంగా అక్కడి పిల్లల చేత టపాకాయలు పేల్చి సంబరాలు జరిపారు. ప్రతి ఏటా చెవిరెడ్డి పిల్లలతో కలసి టపాకాయలు కాల్పించే వారని, ఈ ఏడాది ఆయన అందుబాటులో లేనందున చెవిరెడ్డి కుటుంబీకులు ఆ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేశారు.

# పరికె చెరువు కబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**కొలన్ హన్మంత్ రెడ్డి**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని భూదేవి హిల్స్‌లో ఉన్న పరికె చెరువు కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి భూదేవి హిల్స్‌ను సందర్శించి, చెరువును కబ్జా చేసే వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు హైడ్రా కమిషనర్ గారిని కోరారు. అలాగే, చెరువు చుట్టూ కంచ వేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, లక్ష్మ రెడ్డి, గోరె భాయ్, నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ చంద్రయ్య , బేకు శ్రీనివాస్, పండరి, సోమన్నా శ్రీధర్ రెడ్డి, ఎం.డి. జాకీర్, సంతోష్, ఎం.డి. లాయక్, పెరిక శివ, భరత్ గౌడ్, వేణు గౌడ్, పిల్లి ఆంజనేయులు, మహిళా నాయకులు కౌసల్య, అనిత రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి ఆశీస్సులు ప్రజల పైన ఉండాలి

**కోలన్ గూడా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు.. బండ హైమావతి రాజు, మరియు బండ గౌతమి మల్లేష్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలన్ గూడా గ్రామంలో.. సత్యనారాయణ స్వామి కథను.. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండ హైమావతి రాజు, మరియు బండ గౌతమి మల్లేష్ లు ఘనంగా నిర్వహించడం జరిగింది సత్యనారాయణ కథ చాలా పవిత్రంగా భావించి కోరిన కోరికలు నెరవేరుతాయి అంటూ బండ రాజు తెలియజేస్తూ గ్రామ ప్రజలందరి పైన సత్యనారాయణ స్వామి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని గ్రామస్తుల అందరిని ఆశీర్వదించాలని కోరుకుంటూ ఈ యొక్క సత్యనారాయణ స్వామి కథలో పాల్గొన్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# బాధిత కుటుంబానికి విద్యుత్ ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కు..

**అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 21:** కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన దేవల కొండలరావు కొన్నేళ్ళ క్రితం ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తో మృతి చెందాడు .. బాధిత కుటుంబం గురించి స్థానిక మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు , సంబంధిత విద్యుత్ అధికారుల ద్వారా మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లగా ఇటీవల ఇన్సూరెన్స్ కు సంబంధించిన ఐదు లక్షల రూపాయల చెక్కు మంజూరైంది.. మంగళవారం మంత్రి పొంగులేటి చేతుల మీదుగా మృతుడు కొండలరావు భార్య దేవల దుర్గకు మంజూరైన విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును అందించారు.. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వరరావు , ఏడిఏ కోక్యా నాయక్ ,కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు , మండల నాయకులు చాట్ల పరుశురాం , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందునూరి ఏడుకొండలు , కందునూరి లక్ష్మీనారాయణ ఏర్ల నరేష్ , దేవల వెంకటస్వామి , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆగమయ్యకి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఘన నివాళి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందాల శ్రీరాములు తండ్రి అందేలా ఆగమయ్య పార్థివ దేహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది బాలాపూర్ మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జి బోర్ర రవి మాదిగ, ఆదిలా అమ్రష మాదిగ, వంక ఉపేందర్ మాదిగ, సిహెచ్ చిన్న మాదిగ, డీకే నరసింహా మాదిగ, మహేశ్వరం నియోజకవర్గం ప్రజాతీర్పు పత్రిక ఇన్చార్జి వై యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది

# నూతన వాహనాన్ని ప్రారంభించిన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అజిజ్ నూతన వాహనం కొన్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు ఎండి జాకీర్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, పెరిక శివ, సంతోష్ ముదిరాజ్, నయీమ్, సమీర్ ఖాన్, షఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.


# బాత్రూం లో పడి వివాహిత మృతి



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** బతకెపెల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ కేత,(32) ప్రమాదావశాత్తు బాత్రూం లో జారిపడి మృతి చెందింది వివరాల్లోకి వెళ్తే కేత రెండు సంవత్సరాల నుండి తన రెండు కాళ్ల మడమలకి గుర్రపు మూతులు అను నొప్పులతో బాధపడుతుంది. అట్టి నొప్పులతో బాధపడుతూ దానికి సంబంధించి చికిత్స తీసుకున్న నయం కాకపోవడంతో పది రోజుల క్రితం అట్టి నొప్పులు నయం కావడానికి ఆయుర్వేద మందులు వాడడం వల్ల కాలి మడమలకి పుండ్లు అయినాయి అట్టి పుండ్ల వలన సరిగా నడవలేక ఇబ్బంది పడుతూ ఆరోగ్యం సరిగా లేక ఈరోజు ఉదయం 11 గంటలకు బాత్రూంలో బోర్లపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, అక్కడి నుండి వెంటనే ఆమె తండ్రి కావటి మల్లయ్య జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయినట్లు ధ్రువీకరణ చేయడమైనది.ఆమె మరణం పై ఆమె తండ్రి కావటి మల్లయ్య యొక్క ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఘన నివాళులు

**ప్రజాహిత నాయకులు మాజీ ఎంపీ పాటూరీ రాజగోపాల్ నాయుడు సేవలను స్మరించుకుంటూ 28వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తవణంపల్లి :**చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘం గ్రామంలో మాజీ ఎంపీ కీ.శే. శ్రీ పాటూరు రాజగోపాల్ నాయుడు 28వ వర్ధంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అమర రాజా వ్యవస్థాపక చైర్మన్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడు గారు, మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రమాదేవి , అమర రాజా కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య గౌరీనేని రాజన్న మెమోరియల్ పార్క్ వద్ద శ్రీ రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దిగువమాఘం సర్పంచ్ గోపి , మాజీ సర్పంచ్ కుమార్ నాయుడు , రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాళ్లపల్లి, యల్లంపల్లి సురేష్, అలాగే గల్లా కుటుంబ అభిమానులు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు

# మండలంలో దాబా(రెస్టారెంట్)లపై తనిఖీలు ఏవి







- దాబాలపై కానరాని సంబంధిత శాఖ అధికారుల దాడులు
- ముడుపులతో అధికారుల తనిఖీలు శూన్యం

**నేటిసాక్షి/మంగపేట :** మండల పరిధిలోని కమలాపురం హైవే పక్కన రాము రుచి ధాబా(రెస్టారెంట్)లు పూర్తి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు దాబా (రెస్టారెంట్) నడపాలంటే గ్రామపంచాయతి లైసెన్సు అలాగే ఫుడ్ లైసెన్సు రెస్టారెంట్ ప్రభుత్వపు లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలి ఇవన్నీ ఏమి లేకుండానే ఇష్టం వచ్చినట్లు వ్యవహారిస్తున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు పంచాయతీ అధికారులకు తెలిసినా తెలవనట్టు వ్యవహరించడం వెనుక అంతర్యమేమిటో వారికే తెలియాలి అని ప్రజలు అనుకుంటున్నారు సామాన్య ప్రజలనుండి పన్నులు ముక్కుపిండి వసూలు చేసే అధికారులు ఈ దాబా(రెస్టారెంట్)ల పై అంత ప్రేమ ఎందుకు చూపిస్తున్నారు అని చర్చించుకొంటున్నారు. ధాబా(రెస్టారెంట్) ఏర్పాటు కోసం గతంలో షెడ్డు ఏర్పాటు చేశారు దీనికి ఎలాంటి పంచాయతీ అనుమతులు తీసుకోకుండానే కొన్ని నెలల నుండి దాబా (రెస్టారెంట్) నిర్వహిస్తున్నారు నేషనల్ హైవే పక్కన పూర్తి అనుమతులు లేకుండా యదేచ్ఛగా దాబా(రెస్టారెంట్) నిర్వహిస్తుంటే నిత్యం మండలానికి వెళ్లే అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వెనుక అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.

**దాబా(రెస్టారెంట్)ల్లో జోరుగా మద్యం సిట్టింగ్‌లు**

పగలూ రాత్రి అనే తేడా లేకుండా ధాబా(రెస్టారెంట్)ల్లో మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు దీనివలన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలకు దాబా(రెస్టారెంట్)ల్లో మద్యం సిట్టింగ్ లే కారణమని ఆరోపణలు ఉన్నాయి దాబా(రెస్టారెంట్)ల్లో మద్యం తాగడానికి ఎలాంటి అనుమతులు లేవు గత కొన్ని సంవత్సరాలుగా దాబా(రెస్టారెంట్)ల్లో మద్యాన్ని పూర్తిగా నిషేధించారు కానీ ఈ మధ్య కాలంలో దాబా(రెస్టారెంట్)ల్లో జోరుగా మద్యం సిట్టింగ్‌లు కొనసాగుతున్నాయి దాబా(రెస్టారెంట్)ల నిర్వాహకులు ఏటూరునాగారంలో ఉన్న మద్యం దుకాణాల నుంచి మద్యాన్ని తీసుకొస్తున్నట్లు సమాచారం అంతే కాకుండా కొంత మంది వాహనదారులు మద్యం బాటిళ్లను బయట నుంచి తెచ్చుకొని తాగుతున్నారు ఆ తర్వాత వారు మద్యం మత్తులో వాహనాలను అతివేగంతో జాతీయ రహదారిపై నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు ఈ ప్రమాదాలలో ప్రాణనష్టం జరగడమే కాకుండా అనేక మంది క్షతగ్రాతులు అవుతున్నారు

**అంతంతమాత్రంగానే సంబంధిత అధికారుల తనిఖీలు**

దాబా(రెస్టారెంట్) ల్లో మద్యం సిట్టింగ్‌లు గానీ, మద్యం అమ్మకాలు గానీ లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే కానీ రాష్ట్ర రహదారికి పక్కన ఉన్న దాబా(రెస్టారెంట్)ల్లో సంబంధిత అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు దాబా(రెస్టారెంట్)లోకి సంబంధిత అధికారులు గానీ తనిఖీలకు వేళ్తే ముందుగానే సమాచారం చేరవేస్తున్నారు దీంతో దాబా(రెస్టారెంట్)ల నిర్వాహకులు అప్రమత్తం అవుతున్నారు రాత్రి సమయాల్లో దాబా(రెస్టారెంట్)ల నిర్వాహకులు మద్యం సిట్టింగ్‌లను జోరుగా కొనసాగిస్తున్నట్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు దాబా (రెస్టారెంట్)ల నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు ఆయా శాఖల అధికారులు తలొగ్గుతూ సక్రమంగా తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి ఈ దాబా(రెస్టారెంట్)ల్లో మద్యంలో తాగిన వాహనదారులు అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.
- జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి.
- ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించే పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని (పోలీస్ కామెమొరేషన్ డే / పోలీస్ ఫ్లాగ్ డే)



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, శ్రీ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల బలిదానం దేశానికి గర్వకారణమని కొనియాడారు.పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవి. సమాజంలో భద్రత, శాంతిని కాపాడటంలో పోలీసులు నిరంతరం పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థం జరుపుకోవడం మనందరి బాధ్యత. వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఆదర్శం. జిల్లా పరిపాలనలో పోలీస్ వ్యవస్థ పాత్ర చాలా కీలకం. జిల్లా ప్రజల తరఫున అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీకె. నారాయణ రెడ్డి, మాట్లాడుతూ, దేశ అంతర్గత భద్రతను కాపాడుతూ, చట్టాన్ని అమలు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వీర పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. "పోలీస్ ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు, ప్రజలకు సేవ చేసే మహత్తర అవకాశం. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయి" అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన "జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ (తేది:21-10-2023 నుండి 31-10-2023) వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సంధార్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్.పి శ్రీ కే. నారాయణ రెడ్డి తెలియజేశారు. పోలీస్ పరేడ్ అనంతరం, అమరవీరుల స్థూపం (మార్టీస్ వె-ంమోరియల్) వద్ద జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అడిషనల్ .ఎస్పి బి.రాములు నాయక్,జిల్లా లోని పోలీస్ అధికారులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల గౌరవ వందనం మధ్య జిల్లా అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి,అదనపు ఎస్పీ శ్రీ బి.రాములు నాయక్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,పరిగి డిఎస్పి శ్రీనివాస్ ,తాండూర్ డిఎస్పి శ్రీ బాల కృష్ణ రెడ్డి ,డిసిఆర్బి డిఎస్పి జానయ్య డిటిసి డిఎస్పి శ్రీనివాసులు,ఆర్ డిఎస్పి వీరేష్ ఇన్స్పెక్టర్,ఆర్ఐ లు,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# బర్డ్ ఆసుపత్రిలో దీపావళి సంబరాలు..



- వైద్యులు, సిబ్బంది రోగులతో మమేకం..
- చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఆనందోత్సాహం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలాజీ వికలాంగుల పునరావాస, పరిశోధన కేంద్రం బర్డ్ ఆసుపత్రిలో 1997వ సంవత్సరం నుంచి దీపావళి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ 2019 నుంచి 2024వ సంవత్సరం వరకు దీపావళి వేడుకలు జరపడం నిలిచిపోయింది. తిరిగి ఈ సంవత్సరం నుంచి వైద్యులు, సిబ్బంది కలసి రోగులతో తిరుపతి బర్డ్ హాస్పిటల్ లో దీపావళి సంబరాలు చేసుకున్నారు. ఇక్కడ ఉన్న చిన్నారులతో మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పేషంట్లలో దీపావళి పండుగ జరుపుకోలేక పోయామన్న బాధను పోగొట్టడం ఈ వేడుక ముఖ్యోద్దేశ్యం. ముఖ్యంగా మన రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులతో ఈ పండుగ చేసుకోవడం చాలా ఆనందదాయకం. పలు ప్రాంతాల నుంచి వివిధ రకాలైన అంగవైకల్యంతో బాధపడుతున్న చిన్నారులకు అక్కున చేర్చుకొని వారికి స్వాంతన చేకూర్చడం బర్డ్ హాస్పిటల్ ప్రధమ కర్తవ్యం. ఈరోజు బర్డ్ హాస్పిటల్ లో ఉన్న దివ్యాంగులకు వారి స్వస్థలంలో పండుగ చేసుకోలేదని వారి భావనను తొలగించి వారితో కలిసి ఈరోజు వేడుక చేసుకోవటం చాలా ఎనలేని ఆనందాన్ని ఇచ్చింది. బర్డ్ హాస్పిటల్ డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో పాటు దివ్యాంగులతో మమేకమై వారికి ధైర్యం కల్పిస్తూ మనం కూడా ఒక కుటుంబంలో కలిసిపోయి పండుగ చేసుకునే వాతావరణాన్ని కల్పించడం జరిగింది ముఖ్యంగా డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది బర్డ్ హాస్పిటల్ పేషెంట్స్ తో కలిసి ఇటువంటి పండుగలు చేసుకోవడం ద్వారా వారికి మానసిక స్వాంతన చేకూర్చటంతో పాటు మనోధైర్యాన్ని మరియు నమ్మకం కలిగించడం ప్రధాన లక్ష్యం. బర్డ్ హాస్పిటల్ ఎంతో దివ్యాంగులను సకలాంగులుగా చేసి సమాజంలో తిరిగి వారి పాదాల మీద వారి నడుస్తూ వారు స్వతంత్రంగా జీవించటానికి ఎంతో దోహద పడింది ఇప్పటివరకు ఒక లక్ష 90 వేల పైచిలుకు శస్త్ర చికిత్సలను నిర్వహించి మన రాష్ట్రంలోనే కాకుండా ఆసియా ఖండంలోని అతిపెద్ద హాస్పిటల్ గా ఇది పేరు గాంచిన విషయం అందరికీ తెలిసిన విషయమే. బర్డ్ హాస్పిటల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఎంతో సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది. మన దేశ వ్యాప్తంగా అందరికీ బర్డ్ ద్వారా సేవలు అందించేందుకు అవసరమైన అధునాతన శస్త్ర చికిత్స పరికరాలను కూడా సమకూర్చుకోవడం జరుగుతోంది. మునుముందు అంగవైకల్యంతో బాధపడే చిన్నారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని బర్డ్ సంచాలకులు డాక్టర్ జగదీష్ వెల్లడించారు

# బెల్టుషాపులు లీగలా..? ఇల్లీగలా..?

- గల్లిగల్లికో బెల్టుషాపు
- యువత ప్రాణాలు మద్యంతో చిత్తు
- వైన్ షాపులకు టెండర్లు వేస్తే మరి బెల్టుషాపులపై చర్యలు ఏవి..?
- గ్రామపంచాయతీ ఓట్ల కోసమే బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్నరా..?
- యువకులు ఎన్ని నిరసనలు చేసినా అధికారుల్లో రాని చలనం
- గత ప్రభుత్వ పాలనను కనబరుస్తున్న ప్రస్తుత పాలన




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21:** రాష్ట్రంలో బెల్ట్ షాపుల నిర్మూలన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో అధికారులు బెల్టుషాపులపై దాడులు నిర్వహించి పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలలో మద్యం,గం జాయి,మాదకద్రవ్యాల విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగాయి. యువత మత్తులో తూగుతూ ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అప్పట్లో కొంతమంది సినీ తారల పైన డ్రగ్స్ ఆరోపణలు బలంగానే వెల్లువెత్తాయి. ఏకంగా కొంతమందిని పోలీసులు విచారించి కేసులు కూడానమోదు చేశారు. కేసులు ఏమయ్యాయో ఇప్పటివ రకు తెలియదు. అయితే తనిఖీలతో కాకుండా బెల్టు షాపులు, డ్రగ్స్ ముఠాలపై ఉక్కు పాదం మోపే విధంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా డ్రగ్స్ మాఫియా పై అనేక మార్లు దాడులు చేసి అధికారులు చేతులు దులుపుకున్న ఘటనలు ఎన్నో. ఎందుకంటే గతప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు డ్రగ్స్ తీసు కుంటారనే ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం. లిక్కర్, డ్రగ్స్, గంజాయి, భూముల, మట్టి, ఇసుక మాఫియా చెప్పుకుంటూ పోతే చాలానే ఉ న్నాయనే చెప్పవచ్చు. డ్రగ్స్ మాఫియా పై కఠిన చర్యలు తీసు కోవాలని, అప్పుడే తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని ప్రజలు భావిస్తు న్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అధికారులు కూడా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు వెనుకడుగు వేయకుండా నిజాయితీగా వ్యవహరించాలని ప్రజలు సూచిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను నిర్మూలిం చాలంటే కఠిన నిర్ణయాలు తీసుకుంటేనే అది సాధ్యమవుతుందని అంటున్నారు. మత్తు పానీయాలు నిర్మూలన చేసేందుకు పోలీసు అధికారులకు కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వాలని ప్రజలు సూచిస్తున్నారు.

### బెల్టుషాపులపై చర్యలు శూన్యం:

యువత మత్తుకు బానిసలు కావడం వెనకాల కొంతమంది బడా నేతలు ఉన్నారనే ఆరోపణలు విని పిస్తున్నాయి. చర్యలు చేపడితే వారి వ్యాపారాలకు అడ్డంకిగా మారుతుందని అందుకే బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్నారని అక్రమంగా మద్యం అమ్మకాలు ఎక్కువ జరిగితే సొమ్మును చేసుకోవచ్చనే కుట్ర జరు గుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. యువత భవి ష్యత్తును నాశనం చేస్తున్న వారు ముఖ్యంగా రాజకీయ నాయకుల అండదండలతో వ్యాపారవే త్తలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం డబ్బే లక్ష్యంగా ఇలాంటి నీచ పనులు చేస్తూ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. మందు అలవాట్లు చేసి తమ స్వంత స్వార్థం కోసం వెంట తిప్పుకుంటు జేజేలు కొట్టించుకుంటు యు-వతను కుటుంబాలకు దూరం చెయ్యడమే కాకుండా నెల రాలదానికి కారణం అవుతున్నారు.

# జోరు వర్షంలోనూ కొనసాగుతున్న రుయా కార్మికుల పోరాటం

### 11వ రోజుకు చేరుకున్న నిరసన దీక్షలు.




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రుయా ఆసుపత్రిలో పద్మావతి కంపెనీ భాస్కర్ నాయుడు తొలగించిన 50 మంది కార్మికులను గత 11 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నారు. నిన్నటి నుంచి కుండపోతు వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తున్న పండుగ పూట కుటుంబాన్ని వదిలి తమ ఉద్యోగం తమకు కావాలని వర్షంలో తడుస్తూనే నిరసన తెలుపుతున్నారు.అన్యాయంగా తొలగించినటువంటి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను వీధుల పాలు చేయడం సమంజసం కాదని రుయా యాజమాన్యం, జిల్లా కలెక్టర్ రుయా ఆసుపత్రి చైర్మన్ కూడా ఆయనే కాబట్టి వెంటనే జోక్యం చేసుకొని కార్మిక చట్టాన్ని ఉల్లంఘించి ఏకపక్షంగా తను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును ఖండించి నిరుపేదలు, నిమ్న కులాలకు చెందినటువంటి వారిపట్ల అధికారులు సానుకూలంగా వ్యవహరించి వెంటనే వారి ఉద్యోగాలు వారికి ఇప్పించి వారిని యధాతధంగా కొనసాగించాలని రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్ కోరారు. కరోనా సమయంలో అందరూ భయపడుతున్న సమయంలో ప్రాణాలకు తెగించి ఈ కార్మికులే పని చేశారని. 220 మంది పనిచేయాల్సిన చోట కేవలం 120 మంది పనిచేస్తున్నప్పుడు కూడా ఒక్కొక్కరు 10 వార్డులు పనిచేశారని. అనుభవం పనిచేయగల సామర్థ్యం ఉన్న కార్మికులను పనిచేయించుకోవాలి తప్ప ఈ రకంగా అర్ధాంతరంగా తొలగించడం సరైన విధానం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ బి రాణి వై లక్ష్మమ్మ ఎస్ బి బి సుబ్రహ్మణ్యం రామ్మూర్తి లక్ష్మీదేవి కే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఓకే వ్యక్తికి రెండు ఉద్యోగాలు...!?

### తెలిసిన పట్టించుకోని అధికారులు.....

### జంగం రెడ్డి పల్లి గ్రామంలో గ్రామస్తుల చర్చలు......




**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 21 :** ఒకే పేరుతో రెండు ప్రభుత్వా ఉద్యోగాలు చేస్తున్న సంఘటన నారాయణ పేట్ జిల్లా నర్వ మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఒకరు రెండు ఉద్యోగాలు 1. రేషన్ డీలర్. 2. ఆశావర్కర్ ఉద్యోగం కొనసాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. జంగం రెడ్డిపల్లి గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు..మా గ్రామంలో ఎందరో చదువుకున్న మహిళలు కాలిగా ఉన్నారని అధికారులు విచారించి ఒకటి తొలగించి మరోకరికి అవకాశం కల్పించాలని ఈ రెండు శాఖలకు సంబంధించిన అధికారులు సమగ్ర విచారణ జరిపి ఒకటి తొలగించగలరని గ్రామస్థులు కోరుకున్నారు.

# నెరవేరిన గిరిజనుల దశాబ్దాల కల




- మంత్రి అడ్లూరి తొలి సంతకం..జగన్నాథపూర్ బ్రిడ్జి మంజూరు పైనే..!
- జగన్నాథపూర్-బోర్నపల్లి వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు
- ఆదివాసి గ్రామాల ఇండ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించాలి - జీవన్ రెడ్డి

**నేటి సాక్షి - రాయికల్ :** రాయికల్ మండలంలోని జగన్నాథపూర్-బోర్నపల్లి గిరిజన గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం గిరిజనులు దశాబ్దంగా ఎదురు చూస్తున్నారు. ఆ కలను నెరవేర్చుతూ, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన మంత్రిగా తొలి సంతకం జగన్నాథపూర్ బ్రిడ్జి మంజూరుపైనే చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రకటించారు. నెరవేరిన గిరిజనుల దశాబ్దాల కల మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథపూర్ గ్రామంలో నిర్వహించిన దీపావళి దండారీ-గుస్సాడీ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "జగన్నాథపూర్%-%బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్దాల స్వప్నం. ఈ అంశాన్ని మంత్రి అడ్లూరి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి సంతకం ఈ బ్రిడ్జి మంజూరుపైనే చేశారు" అని తెలిపారు.

### ఆకట్టుకున్న గిరిజన సంస్కృతి.. గుస్సాడీ నృత్యాలు

ఆదివాసీ గ్రామంలో గిరిజనులు తమ ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' కు ప్రత్యేక పూజలు చేశారు. డప్పుల దరువు, గజ్జెల మోత, గుస్సాడీలు వేసిన స్టెప్పులు, కోలాట నృత్యాలు, గోండి పాటలు, హాస్యనాటికల ప్రదర్శనలు సందడి చేశాయి. ఈ వేడుకల్లో జీవన్ రెడ్డి గిరిజనులతో కలసి డప్పు మోగించి ఉత్సాహపరిచారు.

### ఇళ్ల నిర్మాణం, పట్టాలు.. ప్రభుత్వ చొరవ అవసరం-జీవన్ రెడ్డి

"ఆదివాసి గ్రామాల్లో ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్తాను. వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు భూమి పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాను" అన్నారు. 'జల్-జంగిల్-జమీన్'అనే నినాదంతో పోరాడిన కొమురం భీం స్ఫూర్తిని గుర్తుచేశారు.

### కాంగ్రెస్ పాలనలోనే బ్రిడ్జి కల నిజం

"బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం మాజీ సీఎం కేసీఆర్ దగ్గర విన్నవించినా, 8 ఏళ్లలో నెరవేర్చలేదు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 17.50 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి జీ.ఓ. 207 జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం" అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,కొయ్యేడి మహిపాల్, కోడిపెల్లి ఆంజనేయులు, శంకర్, బీర్ సాబ్, శిడెం భీం, మారుతీ, సచిన్, తలారి రాజేష్, బాపురపు రాజీవ్, బత్తిని నాగరాజు, ఉప్పు లక్ష్మణ్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి
- ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సహకారం
- అధికారులపై కలెక్టర్ సీరియస్ సూచనలు
- జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**నేటి సాక్షి - రాయికల్ :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం రాయికల్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, ఆరోగ్య ఉ పకేంద్రాలు వంటి ప్రభుత్వ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, లబ్ధిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

రాయికల్ మండలంలోని సింగరావుపేట, శ్రీరాంనగర్, ఇటిక్యాల గ్రామాల్లో కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా సింగరావుపేట గ్రామంలో లబ్ధిదారులను కలుసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు ప్రారంభించని వారు వెంటనే నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. ఎన్ని ఇండ్లు గ్రౌండ్ ఫ్లోర్ దశలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ దశకు చేరుకున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. "ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుంది, కానీ రవాణా ఖర్చులు, కూలీ వేతనాలు లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా మీకు అందుతుంది" అని కలెక్టర్ వివరించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సెర్ప్ ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోండి అని అధికారులకు ఆదేశించారు.

అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల పరిశీలన

శ్రీరాంనగర్‌లోని అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈజీఎస్ నిధుల ద్వారా జరుగుతున్న ఈ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత సమయానికి పూర్తవ్వాలని సూచించారు. "ప్రజలకు అందే సేవలలో ఆలస్యం జరగకూడదు. పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వ నిధుల ప్రయోజనం ప్రజలకు అందాలి" అని పేర్కొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులు వేగవంతం చేయాలి

15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం PHC పనులను కూడా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు పూర్తి చేయడం ద్వారా గ్రామ ప్రజలకు వైద్యసదు-పాయాలు త్వరగా అందుబాటులోకి రావాలి" అని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఈఈ (పీఆర్) లక్ష్మణ్ రావు, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాద్, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో డ్రైన సమస్య లేకుండా చూడండి

### మహేశ్వరం నియోజకవర్గము మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో.. మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి వార్డులో డ్రైనేజ్ సమస్య పరిశీలించడం జరిగింది వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు వార్డులో ఏ సమస్య ఉన్న నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ మరియు అమీర్పేట గ్రామస్తులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రైస్ మిల్ ప్రారంభించనున్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 21 :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి చేత శ్రీ మిత్ర 4 టన్ రైస్ మిల్ ప్రారంభోత్సవం ఉంటుందని శ్రీ మిత్ర 4 టన్ రైస్ మిల్ యజమానులు పీర్ మైను-ద్దీన్ సుధాకర్ భీమేష్, తెలియజేశారు కాబట్టి చుట్టుపక్కల రైతాంగం ప్రజలు హాజరుకావాలని వారు కోరారు

# మరికల్లో భారీ వర్షం....

## విరిగిపడిన చెట్లను తొలగించిన పోలీసులు...



**నేటి సాక్షి నారాయణపేట. అక్టోబర్ 21 :** నారాయణపేట జిల్లాలోని రాయచూరు అంతరాష్ట్ర ప్రధాన రహదారిపై మంగళవారం సాయంత్రం గాలి వర్షానికి భారీ చెట్టు విరిగిపడింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో చెట్టు రోడ్డుపై అడ్డంగా పడింది. ఆ సమయంలో ప్రయాణికులు లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. మరికల్ ఎస్సై-2 మహేశ్వరి ఆధ్వర్యంలో పోలీసులు చెట్టును పక్కకు తీసి రాకపోకలు పునరుద్ధరించారు. ఏఎస్ఐ మసూద్ పోలీసులు పాల్గొన్నారు.

# రాయబారపు కొండమ్మకు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ..




**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 21:** కూసుమంచి మండలం జక్కేపల్లి ఏస్సీ కాలనీ రాయబారపు రమేష్ తల్లి కొండమ్మ అనారోగ్య మంగళవారం మృతి చెందింది . విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆయన సతీమణి కందాళ విజయమ్మ కొండమ్మ పార్ధీవ దేహానికి సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు.. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య , ఎండి ఆసిఫ్ పాషా, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి , జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ కందుల వెంకట్ నారాయణ, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్, పడిశాల గోపి, సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు వద్యా సైదులు , దాసరి వెంకన్న, నాయకులు చట్టు కనకానయ్య, తంగేళ్ల లక్ష్మయ్య, కోడిరక్క శివ, అలేటి ప్రసాద్ , దార సత్యనారాయణ ఉన్నారు..

# ధనికులతో బీదలు పోటీ పడాలి: లక్ష్మారెడ్డి

## 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఎక్కువ రాజకీయ అవకాశాలు. కేఎల్ఆర్.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి... పేదలను అన్ని రంగాల్లో రాణించేలా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.దేశాల్లో చదువుకునేందుకు ఒక్క ధనికుల పిల్లలే పోతున్నారని... బడుగు బలహీన వర్గాల విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివేందుకు ఫ్యూచర్ సిటిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని కిచ్చెన్నగారు తెలిపారు. ప్రపంచ స్థాయి ఉన్నత విద్యా సంస్థలను ఇక్కడికే తెస్తామన్నారు. బీసీ / ఎస్సీ /ఎస్టీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమసమాజ నిర్మాణం జరుగుతుంది. అందుకే 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అట్టడుగు వర్గాలను సైతం రాజకీయాల్లో రాణించేలా కాంగ్రెస్ అగ్రనాయకత్వం, రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ కొనియాడారు

# తబిత ఆశ్రమంలో దీపావళి వేడుకలు

- ఆశ్రమ పిల్లలకు పటాకులు, స్వీట్స్ అందించిన నాయకులు.
- ఆశ్రమ పిల్లలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న డ్యాన్సర్ వర్షిణి వరుమణి .




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** దీపావళి పండుగ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమం లో ఉన్న నిస్సహాయ పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పటాకులు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆశ్రమం లోని పిల్లలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి దీపావళి పటాకులు కాలుస్తూ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు వివిధ పండుగల పర్వదినాల్లో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి వారికి తల్లితండ్రుల లేని లోటును భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఆశ్రమం లో ఉన్న పిల్లలు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గోదావరిఖని కి చెందిన డ్యాన్స్ మాస్టర్ సర్వేష్ తో పాటు డ్యాన్సర్ వర్షిణి కూడా పాల్గొని పిల్లల మధ్య దీపావళి వేడుకలు చేసుకున్నారు.ఇంకా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్ లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యాదవులు ముందుండాలి



## జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం

**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 21):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అఖిల భారత యాదవ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం రోజున జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా యాదవ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, యాదవ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని రాజేందర్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శుక్రవారం రోజున ఉదయం 10 గంటనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు స్థలం అరబిందా ఫామ్ హౌస్ ఖాదర్ గూడెం మానకొండూర్ మండలం కరీంనగర్ జిల్లా పరిధిలో రాజకీయ పలు అంశాలపై శిక్షణ శిబిరం కలదు ఈ రాజకీయ శిక్షణ తరగతులను యాదవ సంఘాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల జరిగే ఎన్నికలకు సర్పంచి, ఎంపిటిసి, జడ్పీటీసీలు గా ఉండవలసిన వారందరికీ రాజకీయ నిపుణులతో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించబడుతుంది కావున ఈ అవకాశాన్ని ధర్మారం మండలంలో ఉన్న యాదవులు రాజకీయపరంగా ఆలోచన ఉన్న అందరూ సభ్యులు వినియోగించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు, సొసైటీ చైర్మన్ ల ఫోరమ్ అధ్యక్షులు జంగ మహేందర్ ఆవుల ఐలయ్య యాదవ్ కమనపూర్ వైస్ ఎంపీపీ మాజీ ఉప్పరి శ్రీనివాస్, బత్తిని లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు జిల్లా కనుకయ్య మాజీ సర్పంచ్ సంపత్, ఆవుల మల్లయ్య, దారవేణి చిన్న ఓదేలు, తుమ్మల తిరుపతి, పొలం స్వామి, మెండ మహేందర్, దాడి భూమన్న కోల తిరుపతి, పొలం ప్రసాద్, కొమ్మ లచ్చయ్య, పుట్ట మల్లేష్, కొల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్వాములకు అన్న ప్రసాద వితరణ

- నేటి నుండి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో... స్వాములకు అన్న ప్రసాద వితరణ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నేటి బుధవారం నుండి మండల కాలం వరకు ఎమ్మెల్యే బిఎల్ఆర్, బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పులిమేడు ఆశ్రమ గురుస్వామి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తెలిపారు.మంగళవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమేడు ఆశ్రమ గురుస్వామి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి నుండి మండల కాలం వరకు మహా అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని, అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవాని మాత, మరియు ఇతర స్వాములు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించాలని, అదేవిధంగా రేపు చాలా గొప్ప పర్వదినమని స్వాతి నక్షత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ నక్షత్రమని అదేవిధంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-మాధవి వివాహ వార్షికోత్సవ రోజు అని, అదేవిధంగా కార్తీక మాస ప్రారంభోత్సవం కాబట్టి, ఆ ఆదర్శ దంపతుల చేతుల మీదుగా ఈ మండల కాలం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందని, మాధవి మాత సాక్షాత్తు అన్నపూర్ణేశ్వరి స్వరూపమని అన్నారు. ఈ సమావేశంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, సంఘసంస్కర్త గుడిపాటి నవీన్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, నాయుడు గురుస్వామి, గురువారెడ్డి గురుస్వామి, బాలు నాయక్ గురు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



- డిసెంబర్ చివరిలోపు కూసుమంచి జూనియర్ కళాశాల నిర్మాణం పూర్తికి ఆదేశం
- ఖమ్మం జిల్లా ఆసుపత్రికి నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యులు అవసరం
- మంత్రి పొంగులేటి

**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 21 :** పాలేరు నియోజకవర్గ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం, నాణ్యత ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వైద్య, ఆర్%ఊ%బీ, పంచాయతీ రాజ్, విద్యా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించి, దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ నాటికి కళాశాల అందుబాటులోకి కూసుమంచి మండలంలో నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల భవన పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డిసెంబర్ చివరి వరకు నూతన భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టంచేశారు.

## సూపర్ స్పెషాలిటీ వైద్యుల నియామకంపై దృష్టి

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా, నెఫ్రాలజీ (మూత్రపిండాల వైద్యం), యూరాలజీ వంటి కీలక విభాగాలకు సంబంధించి అనుభవం ఉన్న వైద్యులను వెంటనే జిల్లా ఆసుపత్రికి కేటాయించాలని డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)ను ఆయన చరవాణి ద్వారా సంప్రదించి కోరారు.

## ఆరోగ్య కేంద్రాల భవనాలపైనా సమీక్ష

తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల పరిధిలో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. తిరుమలాయపాలెంలో రూ. 25 కోట్లతో చేపట్టనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తైందని, పనులను త్వరలో క్షేత్ర స్థాయిలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్ & బీ పనులు వేగవంతం

పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్ & బీ (రోడ్లు, భవనాలు) శాఖ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, అన్ని పనులూ నాణ్యతతో, సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమీక్షా కార్యక్రమంలో ఆర్%ఊ%బీ ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు తదితర అధికారులు పాల్గొన్నారు.